నమ్మలేని నిజాలు

అశ్లీల నృత్యం
మత్తు తూగుటయ్యల
తెగిన తీగ.

పచ్చి నిజాలు
సత్యహరిశ్చంద్రులు
కలిలో కల్ల.

పాటల రోత
డిజేల ధ్వనిమోత
పడింది కోత

కుక్కల దాడి
పిల్లల మృత్యువాత
చెవిటి మేళం.

చెట్టు మనిషి
పచ్చని బతుకులు
మోడు చితుకు.

- రేడియమ్
సెల్: 9291527757

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

శ్రీనిజాలు

కోట్ల ప్రజల గుండెల్లో
కొలువైన బతుకమ్మ
తీస్తే గౌరవంపొందె
కవి కొరకు వెతుకమ్మ
కోటిని తృణప్రాయంగా
తృణీకరించె కవి
సౌకర్యాలు ఇచ్చినా
స్వీకరించని రవి

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

హైదరాబాద్ గురువారం 12-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:101 పేజీలు:6 వెల: రూ.1/-

వందే భారత్‌ను ఆపండి ప్లీజ్..

ఆదిలాబాద్, డిసెంబర్ 11: సికింద్రాబాద్ - నాగ్ పూర్ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ ఇవాళ ఢిల్లీలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్, బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే లో ఆదాయపరంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ 4 జాబితా లో 30వ స్థానంలో ఉందని, అత్యధిక ఆదాయం ఉన్న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపుదల చేయడం లేదని కిషన్ రెడ్డికి తెలిపారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క రైల్వే స్టేషన్ లో కూడా వందే భారత్ హాల్టింగ్ లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి నిత్యం అనేక మంది వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు హైదరాబాద్, నాగ్ పూర్ వెళ్తుంటారని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో రైలు నిలిపితే రైల్వే సంస్థకు అధిక ఆదాయం రావడంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. కావున ఈ విషయం సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు హాల్టింగ్ కల్పించే విధంగా కృషి చేయాలని వారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, రవీందర్ రావు, బెల్లంకొండ మురళీధర్, జయ రామ రావు పాల్గొన్నారు.

ఉత్తమ అసెంబ్లీ పర్సన్ అవార్డు పరిశీలిస్తాం -స్పీకర్ గడ్డం ప్రసాద్

-అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరగాలి
-స్పీకర్ గడ్డం ప్రసాద్
-పీఏ, పీఆర్ఓల వల్లే ప్రజలతో పెరుగుతున్న దూరం
-ప్రజలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడాలి
-మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
-శాసనసభ ఏ ఒక్కరిదో కాదు
-57 మంది కొత్తవారు
-శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, డిసెంబర్ 11:శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటరీయన్ మాదిరిగా ఉత్తమ అసెంబ్లీ పర్సన్ అవార్డు పరిశీలన చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ వెల్లడించారు. బుధవారం నుంచి రెండు రోజుల పాటు ఎంసీహెచ్ఆర్‌డీలో శాసన సభ, మండలి సభ్యుల ఓరియెంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. గతంలో ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వెంకయ్యనాయుడు వంటి గొప్ప వ్యక్తులు బాగా మాట్లాడి మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. చట్టాలను రూపొందించే హక్కు శాసన సభ్యులకు ఉంటుందన్నారు. గతంలో శాసనసభ సమావేశాలు ఉంటే ప్రజలు చూడరని సినిమా రిలీజ్ వాయిదా వేసుకునేవారని చెప్పారు. మళ్లీ అలాంటి అర్థవంతమైన చర్చలతో కూడిన సమావేశాలు జరుగాలని ఆకాంక్షించారు.

పీఏ, పీఆర్వోలే కారణం

ప్రజాప్రతినిధులకు..ప్రజలకు మధ్య దూరం పెరగడానికి, ఎన్నికల్లో ఓడిపోవడానికి వాళ్ల పీఏలు, పీఆర్వోలు ప్రధాన కారణమవుతున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాట్లాడేందుకు ప్రజలు లేక ఎవరైనా ఫోన్ చేస్తే పీఏలు, పీఆర్వోలు దురుసుగా మాట్లాడతారని, తద్వారా వారిపై కోపం ప్రజాప్రతినిధులపై కోపంగా మారిపోతుందని చెప్పారు. గన్ మెన్‌లతో కూడా ప్రజల్లో కొంత వ్యతిరేకత వస్తోందన్నారు.

ప్రజలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడాలి

ప్రజాప్రతినిధులే ప్రజలతో ఫోన్ లో టచ్ లో ఉండాలని గుత్తా సూచించారు. ప్రస్తుత రాజకీయాలను చూస్తే ఆవేదన కలుగుతోందన్నారు. గాలివాటం రాజకీయాలు మొదలయ్యాక కొత్త ఎమ్మెల్యేలే సభలోకి వస్తున్నారన్నారు. ఎన్నికలు ఖరీదైనవిగా మారిపోయాయన్నారు. తాము సభాపతిగా ఉన్నా సభ ఎన్ని రోజులు నడపాలనే నిర్ణయం ప్రభుత్వానిదేనని, ప్రభుత్వం ఎక్కువ రోజులు సభ నిర్వహించాలనుకుంటే ఎక్కువ రోజులు నడుస్తుందంటూ చెప్పారు.

శాసనసభ ఏ ఒక్కరిదో కాదు : మంత్రి శ్రీధర్‌బాబు

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శాసనసభ ఏ ఒక్కరిదో కాదని ఈ ట్రైనింగ్ సెషన్స్‌కు అందరికీ ఆహ్వానం పంపామని తెలిపారు. శాసనసభ అందరికీ అని? కాంగ్రెస్, బీఆర్ఎస్‌దో వేరే ఇంకా ఎవరిదో కాదని చెప్పారు. పాత రోజుల్లో సిద్ధాంతపరంగా భేదాభిప్రాయాలు ఉన్నా? సభలో ఎవరి పాత్ర వారు పోషించారన్నారు.

57 మంది కొత్తవారు

మొదటిసారి ఎన్నికైన శాసనసభ్యులు 57 మంది ఉన్నారని, వారికి సీనియర్ సభ్యులు ఆదర్శంగా ఉండాలని మంత్రి శ్రీధర్ అన్నారు. తాను మొదటిసారి ఎన్నికైనప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉందని, ఎప్పుడు మాట్లాడే అవకాశం దొరుకుతుందా అని ఎదురు చూసేవాళ్లమన్నారు. తాను నాలుగోసారి సభలో ఉన్నప్పుడు పీఏసీ ప్రతిపక్షానికి ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు అందరూ శాసనసభకు హాజరయ్యే సాంప్రదాయం కొనసాగించాలని, ఎమ్మెల్యేగా గెలిచి సభ రాకుండా దూరంగా ఉండటం రాజ్యాంగ విలువలను అవహేళన చేయడమేనన్నారు.

జైపూర్‌లో రేవంత్ రెడ్డి.. బంధువుల వేడుకలో పాల్గొననున్న సీఎం

-ఎయిర్ పోర్టులో అక్కడి కాంగ్రెస్ నేతల స్వాగతం
-నేడు ఢిల్లీకి.. అక్కడే రెండు రోజులు పాటు

జైపూర్ , డిసెంబర్ 11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బంధువుల వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు బుధవారం రాజస్థాన్ లోని జైపూర్ వెళ్లారు.. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి విమానంలో తన కుటుంబంతో అక్కడికి చేరుకున్నారు.. ఎయిర్ పోర్ట్ లో రాజస్థాన్ పీసీసీ అధ్యక్షుడు గోవింద్ సింగ్, సీఎల్పీ నేత తికారాం జల్లి, ఎమ్మెల్యే అమిత్ చరణ్, తదితరులు రేవంత్ కు స్వాగతం పలికారు.. నేడు , రేపు జైపూర్ లోనే ఉండనున్నారు..

12, 13 తేదీలలో హస్తినలో..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైపూర్ నుంచి రేపు రాత్రి ఢిల్లీకి వెళ్లనున్నారు.. ఆయన 12, 13 తేదీల్లో ఢిల్లీ పెద్దలను కలవనున్నారు. రెండ్రోజుల పాటు దేశ రాజధానిలో పర్యటించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులపై కేంద్ర మంత్రులకు వినతులు ఇవ్వనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ, క్యాబినెట్ విస్తరణ తది తర అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానం తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారు.

తెలంగాణ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా జీతేందర్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 11:తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి గెలుపు ఢంకా మోగించారు. ప్రత్యర్థి చాముండేశ్వరీనాథ్ మీద ఆయన విజయం సాధించారు. విక్టరీ కొట్టిన అనంతరం ఆయన మీడియాతో, మాట్లాడుతూ, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్వీర్యం చేసిందని సీరియస్ అయ్యారు. హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహిస్తామని వెల్లడించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీపై హడావుడి మాత్రమే చేసిందని విమర్శించారు జితేందర్ రెడ్డి. గతంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ హోదాలో కొందరు చీడపురుగులు ఉన్నారని దుయ్యబట్టారు. యువత మత్తుకు బానిస కాకుండా క్రీడల వైపు వచ్చేలా చేస్తామని జితేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన క్రీడా పాలసీని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన సిధారెడ్డికి ఉద్యమాభినందనలు : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 11: కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభినందనలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.

కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు.

'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు.. ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సొయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు.

ఆర్బీఐకి కొత్త గవర్నర్.. బాధ్యతలు స్వీకరించిన సంజయ్ మల్హోత్రా

-కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్న మల్హోత్రా
-తదుపరి గవర్నర్‌గా నియమించిన మోదీ సర్కారు
-నిన్న పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్

న్యూఢిల్లీ, డిసెంబర్ 11:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్బీఐ 26వ గవర్నర్‌గా ఆయన ఇవ్వాళ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి దాకా గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగిసింది. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిన్న శక్తికాంత దాస్ పదవీ విమరణ చేయడంతో.. ఆర్బీఐ తదుపరి గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. నేటి నుంచి మూడేండ్లపాటు ఆయన ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు.

పలు శాఖల్లో ఉన్నతాధికారిగా..

కాగా, ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు. 33ఏండ్ల తన కెరియర్‌లో ఎన్నో ప్రభుత్వ రంగ శాఖల్లో మరెన్నో బాధ్యతల్ని నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు. విద్యుత్తు, ఆర్థిక, పన్నులు, ఐటీ, గనులు తదితర రంగాల్లో సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తుండగా, అంతకుముందు ఆర్థిక సేవల కార్యదర్శిగా ఉన్నారు. ముఖ్యంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు.

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం పదవీ విరమణ చేశారు. రిజర్వ్ బ్యాంక్ 25వ గవర్నర్‌గా ఆరేండ్లు పనిచేసిన ఆయన.. అప్పటి గవర్నర్ ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతో 2018 డిసెంబర్ 12న ఈ పదవిలోకి వచ్చారు. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. కేంద్ర ఆర్థిక శాఖలోని వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ క్రమంలోనే 8 కేంద్ర బడ్జెట్లలో భాగస్వాములయ్యారు. ఇక అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్‌లో రెండుసార్లు టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా దాస్ అగ్రస్థానాల్లో నిలవడం విశేషం.

టీటీడీ ఉద్యోగులకు త్వరలోనే నేమ్ బ్యాడ్జ్.. చైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం!

తిరుపతి, డిసెంబర్ 11: టీటీడీ ఉద్యోగులు అందరికీ తొందరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నానని బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ నేమ్ బ్యాడ్జ్ ఇవ్వడం ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని సులువుగా గుర్తించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

శ్రీనివాసుడి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నానని బీఆర్ నాయుడు తెలిపారు. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జిని త్వరలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

ఇక తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. ఉచిత సర్వదర్శనం కోసం ఒక కంపార్ట్‌మెంట్‌లో భక్తులు వేచి ఉన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతుంది. అదే టైమ్ స్లాటెడ్ సర్వదర్శనానికి 4 గంటల సమయం పడుతుంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. బుధవారం నాడు 67,284 మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా హుండీకి రూ. 4.27 కోట్లు ఆదాయం వచ్చింది.

హార్డ్ వర్క్ ముఖ్యం కాదు.. స్మార్ట్ వర్క్ కావాలి.. కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, డిసెంబర్ 11: హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని కలెక్టర్లను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్య లేకపోతే నియంతృత్వం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనకు ఆరు నెలలు పూర్తవుతున్న సందర్భంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సదస్సు నిర్వహించి 6 నెలల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్నారు. 26జిల్లాల కలెక్టర్లు, 40శాఖల అధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇది రెండో కలెక్టర్ల కాన్ఫరెన్స్.

ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్, డైరెక్షన్ కలెక్టర్‌లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హర్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానన్నారు.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని అంటూ ప్రజాస్వామ్యంలో కరెక్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

దేశంలో ఎక్కువ పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో తాము ఇస్తున్న పింఛన్‌లో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఏడాది స్కూళ్ల ప్రారంభం నాటికి టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. దీపం-2 పథకం కింద 40 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. సంక్రాంతి నాటికి ఆర్ అండ్ బీ రోడ్లపై గుంతలు ఉండకూడదని కలెక్టర్ల సదస్సులో సీఎం ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ కృషి వల్లే విశాఖకు గూగుల్ వచ్చిందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ వల్ల వైజాగ్‌లో ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసీ ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తొలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కువ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పింఛన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హోల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని చంద్రబాబు అన్నారు.

రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళు,, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు.

హైకోర్టులో మోహన్‌బాబుకు ఊరట..

-విచారణ నుంచి మినహాయింపు
-అయన ఇంటి వద్ద పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశం
-నిరంతరం సిసి కెమెరాలతో పర్యవేక్షణ
-విచారణ ఈ నెల 24వ తేదికి వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 11:సినీ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో ఊరట లభించింది. తనకు పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ సినీ నటుడు మోహన్ బాబు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అదేవిధంగా తన ఇంటి వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తాను పోలీసులను సెక్యూరిటీ ఇవ్వాలని కోరినా.. కనీస భద్రత కల్పించలేదని, వెంటనే తన ఇంటి వద్ద భద్రత కల్పించాలని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం నేడు విచారణ జరిపింది. పిటిషనర్ తరుపులన సీనియర్ న్యాయవాదులు నగేష్ రెడ్డి , మురళి మనోహర్ వాదనలు వినిపించారు.

ఈనెల 5న అశోక్‌నగర్ కల్చరల్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సాంస్కృతిక కేంద్రంలో అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో సరస్వతి సమ్మాన్ జాతీయ అవార్డు పొందిన ఎన్.గోపాలకృష్ణను అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి, డా॥పులివర్తి కృష్ణమూర్తి, బైస దేవదాసు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందర రావు, తంగిరాల చక్రవర్తి.

చురక

అదానీపై ఎందుకంత
అధికార పార్టీ ప్రేమ
పార్లమెంటులో చర్చ
పక్కనేసి పెట్టే కామ
అక్రమాలపైన ఎలా
అంతగనం వంతపాట
అమెరికాలో చార్జిషీటు
అంతుతేల్చకుండ ఆట

-వేల్పుల నారాయణ
9440433475

నేటి కందం- నేటికి అందం

యుద్ధములు జరుగు వేళ-ని
బద్ధతతో నుండి యెవరి పక్షమ్మునకున్
సిద్ధులు రాకుండ నిలుచు
శుద్ధుల నిష్పక్షపాత సుగుణుల నెంతున్ !!

(డిసెంబర్ 12 ప్రపంచ నిష్పక్షపాతం దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 12-12-2024

సంబరాలు

ఆనాటి దొంగల ఆయుధాలు
చాకులు, తుపాకులు
ఈనాటి దొంగల సాధనాలు
సెల్‌ఫోన్‌లు
మీ ఒక్కరికే
సమస్యలున్నాయనుకోకు
సమస్యలు లేనివి
శవాలేనని మరువకు
మోసం చేసిన వారితో
మళ్ళీ స్నేహం చేయకు
కుబుసంతో కనిపిస్తున్న
కాలనాగని మరువకు
మాటల్లో స్థిరత్వముందంటే
మనిషిలో ధీరత్వమున్నట్లే
తక్కువగా మాట్లాడుతున్నారంటే
ఎక్కువగా వింటున్నారన్నట్లే.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

రెక్కలు

ఈ క్షణం
నాది
మరుక్షణం
నీది.
అక్షరం-
అందరిదీ.
ఇన్నాళ్ళుగా నేను
పిల్లలకు నేర్పినదాని కన్నా
పిల్లలు నాకు నేర్పిందే
ఎక్కువ.
పరమగురువులు
పసిపిల్లలు
చూడగానే
అన్నీ తెలీసట్టే
వినగానే
అన్నీ అర్థంకావు
హృదయదీపం
లోచూపు

-పి.శ్రీనివాస్ గౌడ్
9949429449

విహారిగారు ఏరిన ముత్యాలను ఒకసారి చదువుదామా!

సుధామగారి వాట్సప్ ప్రసార సంచికలో అత్యంత ప్రజాదరణ పొంద న **"ఏరిన ముత్యాలు"** కాలమ్‌ను ప్రముఖ సాహితీవేత్త విహారిగారు నిర్వహించారు. విహారిగారు పరిచయం చేసిన ఆ సాహితీ మూర్తుల గురించిన విశేషాలతో సాహిత్య చరిత్రలో నిలిచి పోయే విధంగా **"పరి పరి పరిచయాలు"** పేరుతో ఓ గ్రంథాన్ని వెలు వరించారు. విహారిగారికి పరిచయమున్న దివంగత సాహితీమూర్తుల జీవన రేఖల్నీ, వారి వారి వ్యక్తిత్వంలోని గుణ విశేషాలను రచనల్లోని మెరుపులను, సుధామగారి సలహాననుసరించి ఈ గ్రంథాన్ని తీర్చిదిద్దడం లో విహారిగారు సఫలీకృతులైనారు. ఇం దులో పొందుపరచబడిన పరిచ యాలు.. అందరికీ ప్రేరణను కలిగిస్తాయి.. పరిచయం గావింపబడిన రచయితలందరూ కీర్తిశేషులు! అంతేగాక ప్రముఖ సాహితీవేత్తలు, ఉద్దండ పండితులు కావడం విశేషం!

విహారిగారు పేర్కొన్నట్లు.. సాహిత్య వారసత్వం.. సంస్కృతీ అభ్యుదయానికీ, జాతి వెలుగుకీ, వ్యక్తి చేతనకూ ఉపయుక్తం అవుతుంది. ఆ వారసత్వ చిహ్నాల్లో కొన్నింటిని **"ఏరిన ముత్యాలుగా"** విహారి గారు అందిం చడం ఆహ్వానింపదిగింది. సుధామ గారు పేర్కొన్నట్లు.. ఈ **"పరిపరి పరిచయాలు"** వివిధ స్మరణీయ సాహితీమూ ర్తుల అక్షర సాన్నిహిత్యం పొందగలిగిన విశిష్ట రచన! ఈ గ్రంథంలోని 39 మంది ప్రముఖుల పరిచయాలు అందరినీ అలరించే విధంగా రూపుదిద్దిన విహారిగారు వందనీయులు. అభినందనీయులు.

భగీరథ సమానుడు.. సమగ్ర ఆంధ్ర సాహిత్య నిర్మాతగా ఆరుద్రను ఆవిష్కరిం చారు. ఆరుద్ర ఒక సంచలనం.. ఆయన కవి, గేయకర్త, నాటకకర్త, నటుడు, సినిమా రచయిత, నవలాకారుడు, కథకుడు, అనువా దకుడు, పరిశోధకుడు ఇలా.. ఆయన సాహిత్య కృషి ఒక చిత్రవర్ణ పట్టకం అని పేర్కొన్నారు. "త్వమే వాహమ్" నిజాం నిరంకుశ పరిపాలనపై ధిక్కార స్వరానికి నగారా! అని కొనియాడారు. నిజంగానే విహారిగారు పేర్కొన్నట్లు.. భాగవతుల సదాశివ శంకరశాస్త్రి అంటే చాలా మందికి తెలియదు.. ఆరుద్ర అంటేనే అందరికీ తెలుస్తుంది.

వసివాడని సాహితీ **'లత'** వ్యాసంలో **తెన్నేటి జానకీ రామకృష్ణ హేమలత** గురించిన విశేషాలను పొందుపరిచారు. నవలా రచయిత్రిగా ఆమె సాధించిన విజ యాలను ఈ వ్యాసంలో వివరించారు. లత ఇతివృత్తాలు కేంద్ర బిందువు స్త్రీ.. స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, స్వీయ వ్యక్తిత్వం ఆవశ్యకతని ఆమె పునః ఉద్ఘాటించిన సంగతిని విహారిగారు వివరించారు.

నవలా రచయిత నోరి నరసింహ శాస్త్రి గారిని తొలితరం సాహితీ దిగ్గజంగా అభివర్ణిస్తూ మరో వ్యాసాన్ని ఇందులో పొందుపరిచారు. "చారిత్రక నవలా రచనలో అడవి బాపిరాజును శరదృతువుతో పోలిస్తే... నోరి వారిని వసంత రుతువుతో పోల్చడం సము చితమని పేర్కొనడం సమంజసంగా ఉంది.

పాలగుమ్మి పద్మరాజు తెలుగు కథకి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతినార్జించి పెట్టారని కొనియాడుతూ విహారిగారు మరో వ్యాసాన్ని రాశారు.

పాలగుమ్మి పద్మరాజు రచించిన నాటకాల్లో.. "రక్త కన్నీరు" విశేష ఆదరణ పొందిన విషయాన్ని గుర్తు చేశారు- సినీ నటులు నాగభూషణం సహస్రాధిక ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల్లో అలజడి కలిగించిన ఓ గొప్ప నాటక రచయిత పద్మరాజుగారేనని తెలియజెప్పారు.

దాంపత్య జీవన హాస్యం.. ముని మాణిక్యం నరసింహారావు వ్యాసంలో విహారిగారు ముని మాణిక్యం గారి వ్యక్తిత్వాన్ని, రచనలను ఉ న్నతంగా ఆవిష్కరించారు. ఆయన **"కాంతా మనోహరుడు"** కథక చక్రవర్తి, హాస్యపరమేశ్వర్- ఇవేలా వున్నా.. అసలు సిసలు ప్రఖ్యాతి- **"కాంతం మొగుడు"** నుడిలోనే పర్యాప్తమైంది. ఆయనే- వ్యక్తిత్వ ఉన్నతీకరణకు, బతుకు నడకలో స్తిమితత్వ సాధనకూ.. చిన్న కథ ద్వారా పెద్ద సందేశాన్నిచ్చిన మహనీయుడు, స్మరణీయుడు ముని మాణిక్యం నరసింహారావు గారని కొనియాడారు.

అసమాన పాండిత్యం, అద్వితీయ కవిత్వం మూర్తీభవించిన సరస్వతీ పుత్ర **పుట్టపర్తి నారాయణాచార్యులు** గురించి రాసిన వ్యాసంలో ఓ గొప్ప విషయాన్ని ప్రస్తావించారు. ఏమి టంటే.. పుట్టపర్తివారు సాహిత్యపరం గా ఆధునికుల్లో అత్యాధునికులు, ప్రాచీ నుల్లో ప్రాచీన వాఙ్మయ నిధి.. అంతేగాక అనేక భాషల్లో పుట్ట పర్తివారు ఎందరెందరో సాహితీవేత్త లకు ఆరాధనీయులని కొనియా డారు. వారి రచనల్నీ చదవగలిగిన వారికి తప్పకుండా ఆ సాహితీగిరి వృక్షం పంచే తెమ్మెరని ఆహ్లాదించే అదృష్టం కలుగుతుందని పేర్కొన్నారు. 'మరణం ఒక కామా" అనగలిగిన స్థిత ధీరుడుగా **వాకాటి పాండురంగారావు** గారిని ప్రస్తుతిస్తూ రాసిన వ్యాసం విజ్ఞానదా యకంగా ఉంది. మినీ కథల మెగా కథకుడు **కీ.శే. కె.బి.కృష్ణ** అంటూ మరో వ్యాసానికి ఇందులో చోటు కల్పించారు.

> ఇందులో పొందుపరచబడిన పరిచయాలు.. అందరికీ ప్రేరణను కలిగిస్తాయి.. పరిచయం గావింపబడిన రచయితలందరూ కీర్తిశేషులు! అంతేగాక ప్రముఖ సాహితీవేత్తలు, ఉద్దండ పండితులు కావడం విశేషం!

సామాజిక విపర్యయాల సంగ్రహాలు పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు అంటూ ఓ వ్యాసంలో ప్రగతిశీల రచయితగా సుబ్బ రామ య్య మంచి పేరు సంపాదించు కున్నారని కొనియా డారు. **బుచ్చిబాబు** స్మార్తీ, కీర్తీ అజరామరం అంటూ రాసిన వ్యాసంలో బుచ్చిబాబు కథానిక వస్తువుల్లో చాలా మంది కావాలనుకునే సామాజిక స్పృహ ప్రత్యేకంగా ఏమీ ఉండదనీ.. ఆయన కథాతత్వం కూడా ఆయన జీవన తత్వానికి సరిపడే ఉంటుందని అభిప్రాయపడా డారు. హైదరాబాద్‌లో విమల సాహితీ సంస్థవారు బుచ్చిబాబు అవార్డును నెలకొల్పా రనీ.. ఒక సంవత్సరం తనకు లభించిందని విహారిగారు తెలి యజేశారు. **ద్వానా శాస్త్రిగా ఖ్యాతికెక్కిన ద్వాదశి నాగేశ్వర శాస్త్రి** గురించి విహారిగారు మరో వ్యాసం రాసి.. శాస్త్రిగారిని బుద్ధజీవి, మేధావీ, బహు ప్రక్రియా రచయితగా అభివర్ణించారు.

తొలితరం పద్యకవుల్లో సుప్రసి ద్ధులు- బహుగ్రంథకర్తగా భాసిల్లిన కవి పాదుషా పువ్వాడ శేషగిరి రావు గురించి రాసిన ఇంకో వ్యాసంలో పువ్వాడ శేషగిరి రావుగారు ఆయన కుమారుడు తిక్కన సోమయాజి తిక్కన మీద పేరుతో ఆ పేరు పెట్టుకున్నారనీ.. తండ్రీ కొడుకులు ఇరువురి పద్యముద్ర అజరామరమని అభినందించారు.

సోమయాజి కవిత్వంలో భావ సాకుమా ర్యం- ప్రయోగశీలం, లోకజ్ఞత, ఉక్తి వైచిత్రి వంటి గుణ విశేషాలు పుష్కలంగా ఉన్నాయని అభినందించారు. విహారిగారు సోమయాజి సహోద్యోగులు కావడం విశేషం!

కె.బి. లక్ష్మిగారి అందరికీ పరిచయమున్న కొల్లూరి భాగ్యలక్ష్మిగారి గురించి రాస్తూ విహారిగారు చక్కని సమాచారాన్ని అందజేశారు. "సంధ్యా సమీరాలు" వంటి గొప్ప కథతో కె.బి.లక్ష్మి అందరి మన్ననలు పొందారని గుర్తు చేశారు.

తెలుగు సాహితీలోకంలో ప్రగతిశీల రచయి తల్లో మేటిగా నిలిచిన గొప్ప సృజనకారుడు **అవత్స సోమసుందర**ను పరిచయం చేస్తూ.. విహారిగారు సోమసుందరి అనగానే "వజ్రాయుధం" అందరికీ గుర్తుకొస్తుం దని పేర్కొన్నారు. కథకునిగా తనదైన అనుభూతి ముద్రతో జీవితానుభవ నేపథ్యంతో ఆయన కథలు రాశారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా విద్యార్థిగానే ఉద్యమించిన కవి సోమసుందర్ అని వివరిం చారు.

కథానికా జీవిగా, ప్రయోగశీలిగా వెలు గొందిన **డా॥ వేదగిరి రాంబాబు** ను పరిచయం చేస్తూ.. కథానిక రం గంలో ఆయన చేసిన సేవలను సోద హరణంగా వివరించారు.

పేరడీ సూరీడే కాదు.. అసా ధారణ పాం డిత్య ప్రతిభామూర్తిగా **జరుక్ శాస్త్రి**ని పరిచయం చేస్తూ విహారిగారు మరో వ్యాసాన్ని రాశారు.

'బాలి'గా వాసికెక్కిన **మేడిశెట్టి శంకరరావు**ను పరిచయం చేస్తూ.. బాలి ఓ విలక్షణమైన జీవముద్ర కలిగిన చిత్రకారుడని ప్రశంసించారు. ఆయనలో ఉన్న అనుబంధాన్ని విహారిగారు మనతో పంచుకున్నారు.

కుందుర్తి ఆంజనేయులుగారిని పరిచయం చేస్తూ.. వచన కవితా ప్రేమికులకు ఆరాధ్యుడు-మార్గదర్శి అని కొనియాడారు.



ప్రతులకు: విహారి
జె.103, (తేరా బ్లాక్)
రాజపుష్ప అత్రియ
గోల్డెన్ మైల్ రోడ్, కోకాపేట్
హైదరాబాద్-500 075
సెల్: 98480 25600

సుప్రసిద్ధ సామాజిక శాస్త్రవేత్త, హేతువాది, సంఘ సంస్కర్త అయిన **త్రిపురనేని రామ స్వామి**గారి కుమా రుడైన **త్రిపురనేని గోపీచంద్**ను పరి చయం చేస్తూ.. ఈ తరం రచయితల ఊహకు అందనంత మహా మేధావి అని ప్రశంసించారు.

అసాధారణ మేధావి, సహజ నటుడు **గొల్లపూడి మారుతీరావు**ను పరిచయం చేస్తూ.. గొల్లపూడి స్ఫురద్రూపం ఎంత ప్రతిభా వంతమైనదో, ఆయన బహుముఖ ప్రజ్ఞ కూడా అంతే ప్రభావవంతమైందని విహారిగారు పేర్కొన్నారు.

ఆంగికం, ఆహార్యం, వాచికంలో తిరుగులేని ముద్రతో వెలు గొందిన సహజనటుడని ప్రస్తుతిం చారు. గొల్లపూడి సాహితీ ప్రస్థానాన్ని విహారిగారు విశ్లేషించారు.

కథకుడు శ్రీ సుభా (సత్యవోలు వెంకట సాంబశివ సుబ్బారావు) గారి గురించి పరిచయం చేస్తూ శ్రీ సుభా స్త్రీ జీవితంలోని పరిణామ దశల్ని అ ద్భుతంగా చిత్రించారని వివరించారు.

తెలుగు భాషా సాహిత్యాల మీద పట్టుకున్న సారస్వతేయుడుగా **అద్దేపల్లి రామమోహన రావు**గా పరిచయం చేసిన విహారిగారు.. అద్దే పల్లిని సాహితీ లోకంలో కవిగా కంటే.. విమర్శకునిగా.. నిలబెట్టిం దని తెలియ జేశారు.

డా॥ పోతుకూచి సాంబశివ రావును పరిచయం చేస్తూ విహారి గారు.

పోతుకూచి వారు నవలాకా రునిగా గుర్తింపు పొందక ముందే కథకునిగా ప్రసిద్ధులని పేర్కొన్నారు.

డా॥ పోరంకి దక్షిణామూర్తిని సాహితీ సుపుత్రుడుగా, ఆచరణాత్మక వేదాంతిగా వర్ణిస్తూ మరో వ్యాసానికి ఇందులో చోటు కల్పించారు.

ఎదిగిన కొద్దీ ఒదిగిన స్వభా వానికీ, వర్తన, వైశిష్ట్యానికీ నిలువెత్తు సంతకం **డా॥ ఆశావాది ప్రకాశరావు** అంటూ మరో పరిచయ వ్యాసాన్ని రాశారు.

విహారిగారు వాడని జ్ఞాపకాలూ- వసివాడని కతలూ శీర్షికతో **డా॥ కేతు విశ్వనాథరెడ్డి**ని పరిచయం చేస్తూ.. విశ్వనాథరెడ్డి కథలు చాలా మంది పాఠకులు, విమర్శకులు, సాహితీవేత్త లు ప్రశంసించిన వేననీ.. వస్తు రూప పరంగా వారి కథల్లో రెండు ప్రధాన గుణ విశేషాలను ఆరాధిస్తు న్నానని చెప్పారు.

ఆ గుణాలను ఇలా విశ్లేషించారు. 'మనిషి అంతఃకరణ, నైజం యొక్క ధ్వని తరంగాలు- సంవేదనలు సమా హారమంతా నిరాడంబర కథనంతో చిత్రిం చటం మొదటిది. మనుషుల ఆత్మఘోష వెనుక సమాజపు హోరును పూసల్లో దారంలా కూర్చే శిల్ప నైపుణ్యం రెండవది అని కొనియాడారు.

మరో వ్యాసం ద్వారా **సినారె**ను సాహితీ 'విశ్వంభర' మూర్తిగా పరిచయం చేశారు. సినారె రచనలను ప్రస్తావించారు. 'విశ్వంభర' సినారెకి జ్ఞానపీఠ పురస్కార లబ్ధినీ, కీర్తినీ, గౌరవాన్ని చేకూర్చిన మహాకావ్యమనీ.. మానవుడు కథా నాయకుడుగా, ప్రకృతి నేపథ్యంగా, విశాల విశ్వం రంగస్థలంగా కవితాత్మకంగా అలలెత్తిన సాహిత్య సంధువు అని ప్రశంసిం చారు.

సినారె జీవన ప్రస్థానంలో సినీ గేయ రచన ఒక సువర్ణ పరిచ్ఛేదమని వివరిం చారు. సినారె పాటలు భక్తి, దేశభక్తి, మమత, మానవత్వం, ప్రేమ, అనురాగం, ఆప్యాయ త, సాన్నిహిత్యం, స్నేహం, జనపథం, జానపదం వంటి ఎన్నో భావోద్వేగాలకూ. ప్రబోధాలకూ సందేశాలకూ నెలవైనాయని కొనియా డారు. సినారె గజళ్లు ఎందరెందరో గాయనీ గాయకులకూ, కవులకూ స్ఫూర్తినిచ్చాయని తెలిపారు.

కథా ఋషులు ఒకరిద్దరిలో మునిపల్లె రాజుగారు ఒకరంటూ పరిచయం చేసిన వ్యాసంలో ఆయన గురించి విహారిగారు అనేక విషయా లను వివరించారు.

"మనిషి యొక్క అస్తిత్వ వేదనలను చిత్రించడంలో నేను జాతీయ, అంతర్జాతీయ సరిహద్దులను దాటి రాయగలిగాను- వివాదప్రాయ రచనకు నేను దూరంగా జరిగినాను అలాగే పాతదైన మూసపోసినట్లు ఉండే భాష నా రచనల్లో కనబడదు" అంటూ స్వయంగా రాజుగారు ప్రకటించుకోవడం ప్రశంసనీయమని అన్నారు.

కథా రచయితగా, నవలాకర్తగా, ఆంధ్రపత్రిక సంపాదకునిగా ఎదిగి పాఠకులకు గణనీయమైన సేవ చేశారంటూ **వీరాజీ**ని పరిచయ వ్యాసం రాశారు. వీరాజీకి మధ్య తరగతి మనుష్యుల హృదయాలు తెలుసనీ, వారి మనస్తత్వాల్లోని వైచిత్రి, వైరుధ్యాలు కూడా తెలుసంటూ విహారిగారు తమ వ్యాసాన్ని కొనసాగిం చారు. ఆయనకు అనేక సమస్య చిక్కుముళు తెలుసు- అందుకే ఆయన కథలు పాఠకుల గుండెకు హత్తుకునేలా తయారైనాయని వివరించారు. పెద్దరికంతో కొత్త రచయితల్ని ప్రోత్సహించిన ఘనత ఆయనకు ఉందని పేర్కొన్నారు.

మనిషికోసం కథ.. కథ కోసం ఈ మనిషి అన్నట్లు డా॥ పులికంటి కృష్ణారెడ్డి జీవన ప్రస్థానం కొనసాగిం దని తెలుపుతూ విహారిగారు ఓ వ్యాసాన్ని ఇందులో పొందుపరిచారు. తాను నమ్మిన మనిషి గురించి చిత్తశుద్ధితో, తాత్త్వికమైన ఆలోచనతో-ఆర్తితో-కథా రచన చేసిన సాహితీకారుడు పులికంటి కృష్ణారెడ్డి అని అభినందించారు.

ఇంకా విహారిగారు- మలుపుల పయనమే అయినా నడకంతా వెలుగుదారి అంటూ శ్రీపతి గారిని, వృత్తిలో ప్రవృత్తిలో మానవతా విలువలను పరిరక్షించిన డా॥ మల్లెమాల వేణుగోపాలరెడ్డిగారి గురించి, ఇరుకుగూడే బతుకుటిరుసు అంటూ పురాణం శ్రీనివాసశాస్త్రి గురించి, సాహిత్య, సామాజిక సాంస్కృతిక సేవా సుకృతిగా డా॥ వాసా ప్రభావతిగారిని, ఆశయ నిబద్ధతే వ్యక్తిత్వంలోని తేజోరేఖ అంటూ ఆర్.ఎస్.కె. మూర్తిగారిని, పరిచయం చేస్తూ విడివిడిగా వ్యాసాలను రాసి ఈ పుస్తకంలో నిక్షిప్తం చేశారు.

ఉన్నత వ్యక్తిత్వం.. ఉత్తమోత్తమ వక్తృత్వం వంటి గుణ నిధులున్న **డా॥ మాదిరాజు రామలింగేశ్వరరావు**ను పరిచయం చేస్తూ.. రామలింగే శ్వరరావుగారి నవలా నైపుణ్యాన్ని స్థాలీపులాక న్యాయంగా చూపడానికి "బొమ్మా-బొరుసా" నవలని విహారి గారు రేఖామాత్రంగా విశ్లేషించారు.

జీవితసారమే ఆయన కథల సారాంశమంటూ **భమిడిపాటి జగన్నాథరావు**గారిని పరిచయం చేశారు. ఉన్నత సంస్కారమే జీవ ముద్రగ గల కథా వధదర్శి అంటూ **మధురాంతకం రాజారాం**గారి గురించి పరిచయం చేశారు.

ఇలా విహారిగారు ఏరిన ఈ ముత్యాలను ఓసారి చదివితే చాలు.. ఆయా సాహితీ దిగ్గజాల రచనా శైలి.. వారి వ్యక్తిత్వం- పాండిత్యం- పాఠకులకు కావలసినంత సమాచారం లభ్యమవుతుంది. కవులు రచయితలు తమ కలాలకు మరింత పదును పెట్టుకోవడానికి వీలు కలుగుతుంది.

విహారిగారు పరి పరి పరిచ యాలు గ్రంథం ద్వారా మహాను భావుల గురించి పరిశోధనాత్మక వ్యాసాలను సాధికారికంగా అందజేశారు. వీరిలో చాలా మందితో ఆయన కున్న సాన్నిహిత్యాన్ని గ్రహిస్తాం..

విహారిగారు ప్రసన్న భారతి వాట్సప్ ప్రసార సంచికలో ప్రజాదరణ పొందిన "ఏరిన ముత్యాలు" కాలమ్‌లో రాయడంతో పాటు.. ఇలా పుస్తక రూపంలో తేవడం వల్ల- భావి తరాల వారు సైతం చదివి స్ఫూర్తిని పొందే అవకాశముంది.

ఈ సందర్భంగా విహారిగారికి, వారిని ప్రోత్సహించిన సుధామ గారికి వందనాలు తెలియజేద్దాం.

- దాస్యం సేనాధిపతి
సెల్:9440525544

పుస్తక సమీక్షలు

పల్లెపట్టులు శ్రామిక జనాలు

అటు బార, ఇటు బారంత చిన్న రేకుల ఇల్లు, అవిటితనం, చాలీచాలని ఉద్యోగం, ముగ్గురు బిడ్డలు. అయినా పట్టు సడలని ఆత్మవిశ్వాసం, సాహిత్యంలో ఏదో సాధించాలన్న క్రూరమైన కసి, మధురాంతకం నరేంద్ర రాజం లాంటి సాహితీప్రియుల చేయూత రచయిత పేరూరు బాల సుబ్రమణ్యం ను కష్టాల కొలిమిలో 'పుటం' పెట్టిం చి పాళా బంగారంలా మెరిపిం చింది. ఎమ్మే తెలుగు (దూర విద్య) సాధించి పెట్టింది. 'నామిని' లాంటి ప్రముఖ రాయలసీమ రచయితల వరుసన పేరూరి వారినీ కూర్చో బెట్టింది.

ఎకరా, అర ఎకర కమతం, రాయలసీమ సేద్యం, నీటి చుక్కకు ఆకాశం వేపు ఆశగా చూడాల్సిన దుస్థితి, తనవికాని మడకెద్దుల సేద్యం, తీరా పంట పండాక గిట్టు బాటు కాని ధరలు, ఎంత చేసినా, ఏడాదంతా నాలుగు వ్రేళ్ళు నోట్లోకి పోకపోవటం లాంటి పరిసరాల పుట్టి పెరిగిన రచయిత పేరూరు సుబ్రహ్మణ్యంను రచయితగా తీర్చిదిద్దింది. అందుకనే వీరి కథల్లో దుర్భర దారిద్రం సగటు భారతీయ రైతు జీవితం, ఆశా నిరాశల మధ్య బ్రతుకు ఊగిసలాడటం, అయినా అయినా, మొక్కవోని పట్టుదల రేపటిమీది నమ్మకంతో బ్రతుకు లీడ్చుతోన్న తీరు పాఠకులను పాత్రల వెంట లాక్కుపోతుంది.

'మడకెద్దులు' కథల సంపుటిలో 15 కథలున్నాయి. ఇవన్నీ 2008- 2024 మధ్య కాలంలో విశాలాంధ్ర, సాక్షి, తెలుగు-వెలుగు, స్వప్న, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి లాంటి ప్రముఖ సాహిత్య పత్రికలలో ప్రచురించబడి 'పాపులర్' అయ్యా యి. మరికొన్ని కథలు తెలుగు తల్లి (కెనడా) వంటి సాహితీ సంస్థలలో బహుమతులు గెలుచుకు న్నాయి.

ఏతా, వాతా, చెప్పొచ్చేదేమంటే రచయిత పేరూరు సుబ్రమణ్యం త క్కువ రాస్తారు. రాసినవన్నీ, దట్టించిన తుపాకీగుళ్ళు. ఒక్కో కథ చదువుతోన్న పాఠకుల గుండెల్లోకి సూటిగా గురి చేయబడుతాయి. పేలుతాయి. వారి గుండెలు నీరవుతాయి. మరిచిపోలే నంతగా నిలిచిపో తాయి.

సంచికలోని మొదటి కథ **'మనవ రాలే'** తీసుకుందాం, అత్తచా ముండే శ్వరిదే ఆ ఇంటి పెత్తనం అంతా. భర్త రఘురామయ్య, కోడలు సరయు మరియు కొడుక్కు ఆవిడ వాక్కు వేద వాక్కు. అది సరియుకు మూడో గర్భం. చాముండేశ్వరికి వంశోద్ధారకుడైన మనవాడే కావాలన్న పట్టుదల మొదటి సంతానం కూతురు. రెండవ గర్భం కూతురు అని తెలియగానే అత్త కర్కశంగా కడుపుతీయిస్తుంది. ఫ్యామిలీ ప్లానింగ్‌కు చాముండేశ్వరి ససేమిరా, సరయు ఆడపిల్లను ప్రసరిస్తుంది. అత్త అగ్గి గుగ్గిలమవుతుంది. రచయిత ఇక్కడే చిన్న మలుపుత్రి ప్పాడు. చాముండేశ్వరి మొదటి మనవరాలు అఖిల, రఘురామయ్యలు ఉ ండగా ఆమె కూతురు పావని దగ్గరి నుండి ఫోను వస్తుంది. పావని ఇంట్లో ఆవు ప్రసవించింది పెయ్య దూడను ఈను తుంది. తల్లీ కూతుళ్ళు, పెయ్యదూడను ఈనినందుకు అభినందనలు తెలుపు కుంటారు. అంతా తన కూతురు అదృష్టం అని పొంగిపోతుంది చాముండేశ్వరి.

సరిగ్గా ఇదే సమయానికి అఖిల.. నానమ్మకు చిన్న 'చురక' అంటిస్తుంది. అదే.. 'గొడ్డుకో న్యాయం, మనిషికో న్యాయం' ఏంటన్న నిలదీత. కుక్క కాటుకు చెప్పుదెబ్బ తగిలినట్లు చాముండేశ్వరిని ''నిస్త్రాణ' చేస్తాడు రచయిత. చాముండేశ్వరిలాంటి ననా తన ధర్మపరాయుళ్ళను మనవరాలు ద్వారా నిర్ఖీతిగా ప్రశ్నించటం కొసమెరుపు. అసలు సరుకు, చిన్న కథ. అయినా మిన్న కథ.

కరోనా కాలపు కథ మల్లి. భర్త రంగడు తాగుబోతు. అనుమానప్పి శాచి. భార్యాభర్తలు కూతురుకు మల్లి పనిమనిషిగా తెచ్చే ఆదాయమే ఆధారం. కరోనా వల్ల బయటి నుండి వచ్చే మల్లిని పనిలోకి రానివ్వరు. చనిపోవటం తప్ప వేరే మార్గం లేని మల్లికి సూర్యోదయంలా ఓ ఆలోచన వస్తుంది. ముఖానికి మాస్కు, చేతులకు గ్లవుజు వేసుకుని ఒక వెడల్పాటి వెదురుతట్ట మల్లెలు, కనకాంబరాలు, సన్నజాజులు, అమ్ముకుంటుంది. గొప్ప ఆశావాదపు కథ మల్లి.

మరో కథ 'ఆటగదరా శివా!' టైటిల్ చదవగానే తనికెళ్ళభరిణి గుర్తుకు వస్తాడు. అవును. ఆయన పాటతో ప్రేరేపితుడై స్వదేశమైన భారత దేశానికి, భార్యాపిల్లలతో ప్రయాణిస్తాడు. ఆయన ఇల్లు చేరేలోగానే తండ్రి మరణిస్తాడు. స్వదేశం మీద తన తలిదండ్రులు, బంధుమిత్రుల మీద ప్రేమ చూపుతుండాలని చెప్పిన భరణి, ఆయన ఉద్బోధ క్రొత్తగా ఉంది. పేరూరి వారి ఈ 'ప్రయోగం' ముందు ముందు మరికొందరు రచయితలు పాటిస్తే మంచి కథల స్రష్టలు అవుతారు.

మునిగోడు, కోడిగుడ్లు పొరలు, మడకెద్దులు లాంటి కథల్లో మంచి ప్రెజంటేషన్ ఉంది. రాయలసీమ యాస భాషల్ని ముఖ్యంగా క్రింది తరగతి బ్రతుకుల్ని వారి వేదనల్ని. అంతటి వేదనలో కూడా వారి నిజాయితీ మనల్ని ముగ్ధుల్ని చేస్తాయి. పేరూరిగారూ! మీరు మంచి కథలు రాయగలుగుతారు. తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ సాకం నాగరాజ తన ముందు మాటలో చెప్పినట్లు మీలో మంచి కథలు రాసే స్పార్క్ ఉంది. మీ చుట్టూ ఉన్న మీ 'ఊరి వాళ్ళతో తిరుగుతూ వాళ్ళ మాండలికంపై మరింత పట్టు సాధించండి మరిన్ని మంచి కథలు రాయగలుగుతారు మీరు. అభినందనలు..



ప్రతులకు:
పేరూరు
బాలసుబ్రమణ్యం,
22-10-14,
కొరమేనుగుంట,
తిరుపతి-517 501
సెల్: 9849224162

- కూర చిదంబరం
సెల్: 8639338675

కీలు గుర్రం పుస్తకావిష్కరణ

'కీలు గుర్రం' పుస్తకాన్ని ఆవిష్కరించిన శ్రీమతి కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ. వేదికపై డా॥ భూపాల్, డా॥ఎస్.రఘు, డా॥ పత్తిపాక మోహన్ తదితరులు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో దక్కన్ సాహిత్య సభ ఆధ్వర్యంలో డా॥ఎన్.గోపి రచించిన బాల గేయాలు (రచనా బాలం 1965-66) 'కీలు గుర్రం' పుస్తకావిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలో నిర్వహించా రు. వక్తలుగా బాల సాహితీవేత్త, బాలబాట, పిల్లల పత్రిక సంపాదకులు విశాఖపట్నం కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ, విశిష్ట అతిథులుగా డా॥భూపాల్, కవి విమర్శకులు డా॥ఎస్.రఘు, సభాధ్యక్షులుగా డా॥ పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణ విచ్చేసి కీలు గుర్రం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, బాల సాహిత్యవేత్తలు పాల్గొన్నారు.

సృజనాత్మక ఆలోచనాపరుడు పీఎల్ సంజీవరెడ్డి

జేవీ రాముడుకు పురస్కారాన్ని అందజేస్తున్న రామమోహనరావు. వేదికపై ఆచార్య కొలకలూరి ఇనాక్, జస్టిస్ బి. చంద్రకుమార్, డా॥ఎం.కె.రాము, నరసింహప్ప

సృజనాత్మక ఆలోచనాపరుడు పీఎల్ సంజీవరెడ్డి అని తమిళనాడు పూర్వ గవర్నర్ పీస్ రామమోహనరావు అన్నారు. రసమయి సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాయ గానసభలో డా॥ పీఎల్ సంజీవరెడ్డి స్మారక పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన సమైక్యాంధ్ర తొలి డీజీపీ జాస్తి వెంకట రాముడుకు పురస్కారాన్ని అందజేసి మాట్లాడారు. పీఎల్ సంజీవరెడ్డి సూచనతోనే బసవరామ తారకం క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు జరగిందని తెలిపారు. పురస్కార గ్రహిత రాముడు మాట్లాడుతూ చిన్న సహాయం అవసరమైన వారికి చేయగలిగితే ప్రజల హృదయాల్లో స్థానం ఉంటుందని, అవే రివార్డులు, అవార్డులు అన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ.. సంజీవరెడ్డి సాహిత్య సామాజిక సేవా భావం కలవారని అన్నారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, నరసింహప్ప, డా॥ ఎం.కె.రాము, పైడి సందీప్ కృష్ణ, ఆశాలత పాల్గొ

పుస్తక సమీక్ష

మౌన సముద్రంలో దాగిన బడబాగ్ని

మనిషికి ప్రకృతిలో ఉండే మరే ప్రకృతిక వనరుతో పోలిక చెప్పడం సుళువు కాదు. కానీ కవికి ఏ భౌతిక వస్తువుతోనైనా పోలిక చెప్పవచ్చు. ఎందుకంటే కవిలో అగ్నిపర్వతం ఉంటుంది. కవిలో బడబాగ్ని ఉంటుంది. కవిలో కరుణాసముద్రం కూడా ఉంటుంది. అందుకే కవిని బహురూపి అంటారు. గుర్రం జాషువా ఒక చోట

"దీనుడగు
దుఃఖితుండగు నిత్యసంతోషియగును
సత్కవి ధరింప రానివేషములు గలవె'

అంటాడు. బహుశా ఈ నేపథ్యమంతా అంతరంగంలో తారాడడం వల్ల కావచ్చు, సబ్బని లక్ష్మీనారాయణ గారు తన కవితా సంపుటికి మౌన సముద్రం అని పేరు పెట్టుకున్నాడు. సబ్బని లక్ష్మీనారాయణ గారి పాతిక సంవత్సరాల కిందటి మౌన సముద్రం సంపుటి లోని కవిత్వమంతా రూపంలో సంక్షిప్తకి భావంలో వైశాల్యానికి ఒక కొలమానంలా మిగిలిపోయింది. కవి స్వభావానికి కవిత్వ స్వభావానికి పెద్దగా భేదం ఉండదు. కవి స్వభావం కాలం చేత ప్రభావితమవుతుంది. అందువల్లనే కవి నివసించిన కాలాన్ని బట్టి ఆయన రాతలని అంచనా వేయవచ్చు. ఆయన రాతలను బట్టి ఆయన నివసించిన కాలాన్ని కూడా అంచనా వేయవచ్చు అంటారు.

బయట నుండి చూసే వాళ్లకు కొందరికి చిన్న విషయంగా కనిపించేవి కూడా కవికి పెద్ద గాయంగా మారిపోయిన సందర్భాలు ఉంటాయి. ఈ సంపుటిలో ముందుమాట రాస్తూ ఎన్ గోపి 'ఈ లక్ష్మీనారాయణుడు పత్రికల నుండి అనాదరణకు గురై శంకరుడిలా గరళం మింగాడు' అంటారు. కవి కూడా ఈ సంపుటిలో వస్తున్న కవితల్లో నాలుగైదు కూడా పత్రికల్లో ప్రచురించబడలేదు అని చెప్పుకున్నాడు. పత్రికల్లో ప్రచురించబడకపోవడం అనేది అనర్హతా కాదు, అట్లని అర్హతా కాదు.

ఏ వస్తువు మీద రాశాడు, ఏ అభివ్యక్తితో ఆకట్టుకున్నాడు అనేదే కవిని అంచనా వేయడానికి ఒక కొలబద్ద. ఇటీవల ఒక ఝార్ఖండ్ కవి తన కవితను 'ఊర్లోకి పులి వచ్చింది' అని మొదలు

మనిషికి ప్రకృతిలో ఉండే మరే ప్రకృతిక వనరుతో పోలిక చెప్పడం సుళువు కాదు. కానీ కవికి ఏ భౌతిక వస్తువుతోనైనా పోలిక చెప్పవచ్చు. ఎందుకంటే కవిలో అగ్నిపర్వతం ఉంటుంది. కవిలో బడబాగ్ని ఉంటుంది. కవిలో కరుణా సముద్రం కూడా ఉంటుంది. అందుకే కవిని బహురూపి అంటారు.

పెడతాడు. అతని మాట విన్న వాళ్ళందరూ భయంతో పరుగెడుతూ అదే మాట అంటుంటారు అందులో చివరికి ఒక వ్యక్తి మాత్రమే అంటాడు 'ఊర్లోకి పులి రాలేదు, అడవిలోకి ఊరు వచ్చింది' అని. అతడు కవి. సబ్బని లక్ష్మీనారాయణ గారి ఈ కవిత చూడండి.

"కుందేళ్లను లేళ్లను
పులులు వేటాడేవి
పులుల్ని సింహాలనూ
మనిషి వేటాడేవాడు
నేడు లేళ్ళు లేవు పులులు లేవు
బతుకే అడివైపోయి
మనిషిని మనిషే
వేటాడుతున్నాడు"

మరోచోట ఫుట్ పాత్ గురించి రాస్తూ

"మట్టిలో మట్టి కొట్టుకుపోయే పిల్లలు
వైభవ భవనాల ముందు
అనాథ శిశువులై, అద్దాల్లో కళేబరాలై ఆనంద దోలికలై"తేలిపోతుంటారు కాళ్లు చేతులు లేని మానవ కళేబరం వాడు

ఆకలి సంద్రములో పడి నడిరోడ్డులో తాబేలు లాగా ఈదుకుపోతుంటాడు. గోచీ గుడ్డలు లేని నిర్భాగ్యపు ముసలివాడు

కాలే కడుపు కోసం చౌరస్తాలో పక్షిలా గొంతెత్తి పాడుతుంటాడు'

అంటాడు. 'తెర తీయగరాదా'లో

'కథ కల్తీ సరుకు సినీ పంటకు

రెండు చనుగుబ్బలు, పిడికెడు నాజూకు నడుము

బొడ్డూడగ బహుశోకుగ చూపిస్తే కాసుల పంట రాలదా'

వ్యంగ్యం విసురతాడు. ఇలా విభిన్నమైన వస్తువుల మీద సామాజిక స్పృహతో రాసినటువంటి కవిత్వం సబ్బని వారిది. సబ్బని వారికి తెలుగు మాత్రమే కాకుండా హిందీ, ఇంగ్లీష్ బాగా తెలిసిన భాషలు. వారి మీద ఆ ప్రభావం కూడా ఉందని ఈ సంపుటి చెప్పకనే చెబుతుంది. మనందరికీ ఇష్టమైన రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి పద్యం గుర్తొచ్చే ఒక పద్యం 'ఎక్కడ జనులు మునులై సంచరిస్తారో'.

'ఎక్కడ జనం గొర్రెల్లా తలవంచక బతుకుతారో
ఎక్కడ కవులు, కళాకారులు,రచయితలు నిర్భయంగా గొంతెత్తుతారో
ఎక్కడ మానవుడు, మహనీయుడు మనిషై బతికి నిలుస్తాడో
అక్కడ నన్ను పుట్టించు తండ్రి అలాంటి సమాజంలో నన్ను బతకనియ్'

అన్నప్పుడు ఓ మై ఫాదర్ లెట్ మై కంట్రీ అవేక్ అన్న మాట ప్రభావం చాలా స్పష్టంగానే తెలుస్తుంది. మరోచోట హెర్బర్ట్ కవితకి 'ఈస్టర్ పక్షి'గా చేసిన అనువాదం కూడా ఈ సంపుటికి రూపపరమైన ఆకర్షరణే. ఇంతకీ కవి లోపల

25 ఏళ్ల తర్వాత మౌన సముద్రాన్ని సమీక్షించుకొని పునర్ముద్రణకు వెళుతున్న సందర్భంగా ఈ పుస్తకాన్ని పాఠకులు మరింత ఇష్టంగా చదువుతారని ఆశించవచ్చు.

దాగిన బడబాగ్ని ఏమిటో సంపుటి శీర్షిక చెబుతుంది.

'గరళం మింగాలి తప్పదు శంకరుడిలా బతుకు సముద్రాన్ని చిలికితే హాలాహలమే వస్తుంది ముందుగా. మౌన సముద్రం ఇది

బతుకు గాంభీర్య హృదయ సముద్రంఇది
పాలసముద్రం కాదు ఇది
తుఫాను ముందటి ప్రశాంత సముద్రంఇది
దేవతలు లేరిక్కడ
అంతా మానవులు, దానవులే'

అనడం ద్వారా వర్తమాన సమాజంలోని ప్రకటిత జెండాలకు, అప్రకటిత అంతరంగపు ఎజెండాలకు నడుమ ఉన్న తేడా పసిగట్టగలిగినప్పుడు కవి అంతరంగంలో జరిగిన సంఘర్షణ ఈ కవిత్వమంతా. ఇందులో ఉన్న 50 కవితలు అత్యంత సంక్షిప్తంగా ఉండి విస్తారమైన భావాన్ని వ్యక్తపరుస్తూ ఉంటాయి. బహుశా లక్ష్మీనారాయణ గారి యవ్వన కాలపు కవిత్వం ఇది. అప్పటి ఆవేశం, ఆలోచన తప్పదనే సంయమనం కలగల్సి ఉండడం మౌన సముద్రం విశిష్టత. 25 ఏళ్ల తర్వాత మౌన సముద్రాన్ని సమీక్షించుకొని పునర్ముద్రణకు వెళుతున్న సందర్భంగా ఈ పుస్తకాన్ని పాఠకులు మరింత ఇష్టంగా చదువుతారని ఆశించవచ్చు.

-ఏనుగు నరసింహారెడ్డి
897869183

సబ్బని లక్ష్మీనారాయణ

ప్రతులకు:
- సబ్బని లక్ష్మీనారాయణ
సెల్:8985251271

సాహిత్యంతో పాటు సామాజిక సేవా అలవరుచుకోవాలి

-డా॥ వెలుదండ నిత్యానందరావు

సమాజంలో సాహిత్యవేత్తలు ఎందరో విశేష కృషి చేస్తున్నారు. సామాజిక సేవ చేయాలని తనకు

అభినంద సభలో ముఖ్య అతిథి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, బైస దేవదాసు, ఆచార్య కడారి సత్యమూర్తి, గొళ్ళమూడి పద్మావతి, పులివర్తి కృష్ణమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, కూర చిదంబరం, బండారుపల్లి రామచంద్రరావు, వేణుశ్రీ, కోరుపోరు మాధవరావు.

తొలిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డిగారు అవార్డు ఇచ్చారని, ఎందరో నాకు ప్రేరణ ఇచ్చారని అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ అవార్డు గ్రహితల అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహితలను అభినందించారు.

అవార్డ్ గ్రహితలు మంచి సాహిత్య కృషి చేయాలని డా॥ పులివర్తి కృష్ణమూర్తి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

సాహిత్యం గొప్ప జీవితాన్ని ప్రసాదిస్తుందని, కవులు-రచయితలు సమాజం బాధని అక్షరీకరించి సమాజాన్ని మార్చే కృషి చేయాలని బైస దేవదాసు తన ప్రసంగంలో పేర్కొంటూ సమస్యల్ని పరిష్కరించేందుకు సాహిత్యం దివ్య ఔషధంగా పని చేస్తుందని సాహిత్యం-తననెంతో మార్చిందని వివరించారు.. ఏబిబిఎస్-కవుల్ని ప్రోత్సహించే తీరు అభినందనీయమన్నారు.

ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డిని అభినందిస్తున్న అతిథులు.

సరస్వతి సమ్మాన్ అవార్డ్‌కు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ గోపాలకృష్ణ, భారత భాషాభూషణ్ కూర చిదంబరం- డా॥ కర్నాటి లింగయ్య, నంన్నుతీ భాషాభూషణ్, కొండూరి కాశీ విశేశ్వరరావు, వేణుశ్రీ, సాహిత్య శ్రీ అవార్డ్ గ్రహీతలైన కోరుపోలు మాధవరావు, కె.బి.ఎన్.ఎల్ ప్రసన్నకుమారి, డి. శ్రీనాథ్‌గౌడ్, బండారుపల్లి రామచంద్రరావు, వైరాగ్యం ప్రభాకర్‌లను వైస్ ఛాన్సలర్ డా॥ వెలుదండ నిత్యానంద రావు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సభకు ఆచార్య సత్యమూర్తి కడారి అధ్యక్షత వహించారు. సభకు స్వాగతం కవి సమ్మేళనం తంగిరాల చక్రవర్తి నిర్వహించగా సభను గోళ్ళ మూడి పద్మావతి నిర్వహించి వందన సమర్పణ చేశారు. ఈ సభలో ఆంజనేయులు, డా॥ నాగేశ్వరరావు, అవుసలి ఆంజనేయులు, కె. విజయ్‌కు మార్, కొండూరి కాశీ విశ్వనాథరావు, కె. మాధవ రావు, ప్రభాకర్, గజవెళ్ళి కవితలు చదివారు.

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం-కవివారం'లో కవులు పాల్గొని చదివిన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం..

హైదరాబాద్, డిసెంబర్ 10.

-బెల్లంకొండ సంపత్ కుమార్ -సంపాదకులు..

ఇంటర్నెట్టు యేరు!

మిలమిలల సిలికాన్ చిప్పవు టెక్ గొప్పవు
లాలిపప్పువు పొగలుకక్కే కాఫీకప్పువు
రోజువుమోజువు ఫోటోలపోజువు
ఉత్తవెర్రివి,ఊసుల మర్రివి
లైట్ల లహరివి, జ్ఞాపకాల గ్యాలరీవి
సరసానివి,చరవాణివి
చార్జింగ్ ప్రాణివి, చిగురుపాణివి
మహారాణివి,మధుర వాణివి
తోకవు,తొండానివి,బ్రహ్మాండానివి
అల్లువు అచ్చువు,హార్ట్ టచ్చువు
అంకెలస్విచ్చువు, పొగలేని చిచ్చువు
కొండముచ్చువుశాండ్ విచ్ వు,సారూరించే సానువు
సో మచ్ వు ,స్మార్ట్ టచ్ వు బహుభాషవు....నా బహిర్ శ్వాసవు
పశ్నవు జవాబువు
మాటవు పాటవుఆటవు,డాటవు
ఆనందాల బాటవు
వంటవు,మంటవుటైంపాసు తంటవు
కొండాకోతివి,నంగనాచివి
బుంగమూతివి బుడతబూచివి
నాన్న పేచివి,అమ్మకూచివి
గూగాలువి,గుండెవి
ఆమెజానువి... ....నా జానువే
నింగి నీలానివి దొంగ గాలానివి
బ్లూ భూగోళానివే ట్రూగందరగోళ మేళానివే
మిత్రాంగివి,చిత్రాంగివి,
ఆత్రాంగీవి అన్నీటికి సూత్రాంగివీ
సీరియల్ వి,సినిమావీ
అనుబంధాల కామావు అందాల డ్రామావు
బొమ్మవు,అమ్మవు,చెమ్మవు,కమ్మవు
నన్ను నిముషం నమ్మవు నిలువునా అమ్మవు
ఆళివి,లాలివి నిండు చూలాలివి నిముష బాలింతవు
ఋతువు కాంతవు ఋజువు కాంతివి
అలల అశాంతివి ఆశల కాంతవి
భ్రమలభ్రాంతివి పోస్టుల వాంతివి
విషపు ఆవులింతవు,విశ్వవింతవు
5 జీవివి,6జీవివి .....నువ్వు చిరంజీవివే!
ముండమోపివి,ముదురు మోవివి
దూరవాణివి, కీరవాణివి
శాకినీ,డాకిని,మోహినీ
నన్ను క్షణం వదలని పిశాచినీ
బైనరీ కోడువు,ఆడువు,వదలనీ వల్లకాడువు
ఆటలాఆడించే నానో తాడువు,పాడువు, చీపాడువు
పూలకొమ్మవు వెన్నెలకొండవు వన్నెలకోనవు
జడివానవు వరదవు వదలని.... నెరజాణవే
జీబీవి మానని మోడ్రన్ హాబీవి
మేధో బేబివి మాయల ఊబివి
అలల కలరువు కలల అలరువు
అద్దాల డోరువు ఆనందాల తేరువు
మనసు మాగ్నెట్టువు ఇంటర్నెట్టు యేరువు
ఇయర్ ఫోనువు ఇంటి పోరువు
కంటి పల్లేరువు..... కొంప కొల్లేరువు!.
మనో రోగానివి మరో లోకానివి
హాల్లో అల్లకల్లోలానివి
ముల్లోకాలు ఎలే సెల్లోకానివి
చెదల సెల్లాయనమఃఎదలో ముల్లాయనమః.

-రమేశ్ నల్లగొండ

సరిపోదు చెప్పడానికి !

వెన్ను భాగాన్ని పరచుకున్న జుట్టును
వేళ్ళతో సుతారంగా ముడివేసి
కంటిరెప్పల బరువును
అమాంతం దించుకొని
కాలి అందెల సవ్వడి ప్రణవంగా
మెత్తని అడుగులతో వడివడిగా
ప్రపంచంపై సూరీడు పాకక ముందే
మొదలయ్యే ఉదయం ఆమెతో.
తెల్లటి ముగ్గు రేఖలు
వేలి సందుల నుండి జాలువారి
వయ్యారాలు పోతుంటాయి
చేతి రుచుల కమ్మదనాలు
బయటివారిని ఒకింత
నిలువరిస్తాయి ఇంటిముందు
అగరొత్తుల పరిమళాలు
దేవతా దీవెనలై వ్యాపిస్తాయి.
ఇంటినిండా..
బద్ధకం కప్పుకున్న దేహాలు
మగతగా దొర్లుతుంటాయి
వారి అవసరాల కోసం ఆమె
శరీరంలో ఇంకిన తేజస్సును
అరువు తెచ్చుకుంటుంది
మళ్లీ మళ్లీ కొత్తగా.
త్యాగాల కుంచె ధరించి
ప్రతి క్షణం వారి కోరికలకు
నునువెచ్చని మమకారాల
వన్నెలద్దుతూ
జీవన కాంతిని ప్రసరిస్తూ ఆమె.
అడుగడుగున ఆమె పదనర్తనం
వెన్నెల చల్లదనంలా
స్వచ్ఛతకు మారు పేరవుతుంది
తనకు తాను తప్ప
అందరికి మాత్రం ఆమే.
.ఆమే అలిగిన నాడు....?
ఏ భాషా భావం
విప్పలేదు ఆ శక్తిని
కూర్చలేదు ఆనందాకృతిని..

-అరుణ ధూళిపాళ

పరంజ్యోతి

లముక్కుపచ్చలారని ముద్దుబిడ్డ
రహదారి రక్కసికి కబళమయింది
కొడిగట్టే దీపం నాలుగు దీపాలను
వెలిగించిగానీ కొండెక్కలేదు
జ్వలించే దీపమై మరో నాలుగిళ్ళలో జ్యోతి
వెలిగించిగానీ కోవెల చేరలేదు
అచేతనంలోకి జారిన ఆత్మజ్యోతి పరంజ్యోతి
స్వరూపమై పంచహారతి వెలిగించిగానీ
పరమాత్మలో ఐక్యం కాలేదు
అవయవ దానంతో అమృతనానికి అర్హమిచ్చిన
మానవతకు వందనం
ముక్కలైన కన్నపేగు మరో పేగు బంధానికి
పాదుగా మారిన
మహోన్నతకు అభివందనం

-పద్మశ్రీ చెన్నోజ్వల

నేనై పోతా

ఒక్క మాట ఆ చిట్టి పెదాలలో
చిరునవ్వును పూస్తే
ఈ ప్రపంచమంతా
నేను మాటై ప్రవహిస్తా
ఒక చిల్లిగవ్వ ఆ చిట్టి గుండెల
తడై నిలుస్తుంది అంటే
ఈ ప్రపంచమంతా
నేను పైసల వర్షమై కురుస్తా
పిడికెడు అన్నం
ఆ చిట్టి కడుపుల ఆకలి
తీర్చుతుందంటే
ఈ ప్రపంచమంతా అన్నమై
నిండిపోతా
ఒక్క అక్షరం
ఆ చిట్టి హృదయాలలో
జ్ఞానమై పూస్తుందంటే
ఈ ప్రపంచం నిండా
అక్షరమై తడిపేస్తా

-గుండెల్లి ఇస్తారి
9849983874

కాల జ్ఞానం

నువ్వో మెట్లెక్కావనుకో
నీ పక్కనుండివెళ్ళి
వాళ్ళు
రెండు మెట్లెక్కుతున్నారు
నువ్వాలాగే
నుంచున్నావనుకో
వాళ్ళు
ఆకాశాన్ని ఆక్రమిస్తారు
నువ్వుదుగంటుతావు

నల్లికుట్లోడు!

చీమలు పెట్టిన పుట్టలు
పాములకు నెలవైనట్లు.
తేనెటీగలు పెట్టిన తేనె
తెరువరుల పాలైనట్లు.
కాకి పొదిగిన కోయిల గుడ్లు
కోయిల పిల్లలైనట్లు.
తుమ్మెద గూట్లోని పచ్చపురుగు
బ్రాంతి కలుగు భ్రమరంబైనట్లు.
తా కుదువక దాచిన సొమ్ము
దొంగల పాల్ చేసినట్లు
ఆల్చిప్పలో పడ్డ స్వాతిచినుకులు
మేటి ముత్యములైనట్లు
చుట్టూ వల్మీకము పెరగంగ
దారి దొంగ వాల్మీకి అయినట్లు.
నల్లులు కుట్టి మెళుకువగా ఉన్న
ఇంట దొంగలు పడరన్నట్లు.
పురుగుపుట్ట చీమలు తుమ్మెదైన
దొంగ నల్లి యైన మేలు రా.
నరునివై వుండి నలుగురికి
చేయూత అందించవేలరా!.
పక్కనే ఉండి తెలియకుండా
నల్లి లెక్క కుట్టు నల్లికుట్లోడు. !
నల్లికుట్లోన్ని నమ్మకురా
వాడు తేలు కొండి రా
నమ్మి నాన బోస్తే
పుచ్చి పనికిరాని బుర్రలైతయి !.

పి.బక్కారెడ్డి
9705315250

అనతికాలంలోనే అత్యంత పరివ్యాప్తిపొందిన
లఘుకవితా ప్రక్రియ

సప్తపది

జీవితసత్యాల ఆవిష్కరణం
సామాజిక బ్రతుకుఘటనల వ్యాఖ్యానం

సృజన కర్త
సుధామ
నిర్వహణ
విహారి
శాంతిమూర్తి

ఈ వారం నేటినిజం సాహితీకిరటాలు కు ఎంపికయిన వివిధకవుల సప్తపదులు

వనస్పతి
వాచస్పతి
వనరులు, విజ్ఞానము వృద్ధిచెందాలంటే
ఆశీర్వదించాలి బృహస్పతి.
-దబ్బీరు ప్రభాకర్, రాయపూర్.

ప్రవాసం
ఆవాసం
జీవనభృతి కోసం అనివార్యం జనారణ్యాలలో
నివాసం.
-శ్రీనివాస్ పుణ్యమూర్తుల, హైదరాబాద్.

నుడికారము
వెటకారము
భావాన్ని బట్టే ఉంటుంది ఆశించే ప్రతికారము
-అర్చన కోవూరు హైదరాబాద్

ప్రణతి
ప్రణుతి
కీర్తనలతో దైవానికి చేర్చవచ్చు మన వినుతి
-ఇలపావులూరి రాజ్యలక్ష్మి హైదరాబాద్

వారి
నారి
నీటి కరువు కన్నీరు భరించేది సంసారి.
-ఉమ ఐ ఎస్ శాస్త్రి నేరెడిమెట్ హైదరాబాద్

బొమ్మ
చెమ్మ
గీసిన చెట్టుకు నీరు పోయకుంటే ఎలాగమ్మ
-వి శ్రీనివాస మూర్తి హైదరాబాదు

కూడు
గూడు
మందు, మాకు పట్టించుకోరెవరు గాజా గోడు.
-మురళి ఎఱ్ఱాప్రగడ, పలివెల.

పథము
రథము
జీవితాన్ని ధర్మమార్గంలో సాగించాలని
చేసుకోవాలి శపథము
-సూర్యదేవర రవికుమార్ గుంటూరు

యుగధర్మము
రాజధర్మము
పుట్టిన ప్రతి మనిషికీ తప్పదు కాలధర్మము
-ఉదంద్రావు రమణబాబు నరసన్నపేట

తీర్పరి
కూర్పరి
వ్యవహారాలను చక్కదిద్దటంలో అవుతారు అతడే
నేర్పరి.
-దోసపాటి వేంకటరామచంద్రరావు విజయనగరం

సర్వం
పర్వం
మనం గెలిచినా ఎప్పుడు ఉండకూడదు
గర్వం.....!!
-పి.వీర వేంకట బద్రినాథ్ 6.వ.తరగతి హైదరాబాదు

అభయం
నిర్భయం
శ్రమించే వ్యక్తిని చూస్తే ఓటమికి భయం
-నెల్లుట్ల శ్రీనివాసులు, చెన్నై ,

బూటకం
నాటకం
బ్రతుకంతా నటించేవారికి చివరి మజిలీ కంటకం
-శేష శైలజ(శైలి), విశాఖపట్టణం

మనము
ఆగమనము
శక్తి విశ్వవృత్తములో మూలవిరాట్టు. జగత్తుకు.
గమనము.
-శ్రీ విశ్వేశ్వరమ్. భువనేశ్వరము, ఒడిశా.

అపరవిద్య
పరవిద్య
భౌతికంగా పారమార్థింకగా సమతుల్యత
విధానమే సద్విద్య
-ఆచార్య వై వి సుబ్రహ్మణ్యం, హైదరాబాద్

పోరాడాలి
పారాడాలి
ప్రభుత్వంతో. హైడ్రాప్రజల యుద్ధం దేవుడే
కాపాడాలి .
-శ్రీమతి కమలా దేవి, మాదాపూర్, హైదరాబాద్.

అతివాదం
అనువాదం
అర్థంకాకుంటే అందించే అవధానం అవుతుంది
అపవాదం
-విత్తనాల విజయ కుమార్ హైదరాబాద్

జానడైనది
బారెడైనది
సొగసరి..నల్లని జడసిరి..ముదిమిన తెల్లనైనది
-పి.బాలాత్రిపుర సుందరి, హైదరాబాద్

రూపాలు!
లోపాలు!
వృద్ధుల అనుభవాలు యువకులకు దారిచూపే
దీపాలు!
-సిహెచ్.వి. బృందావన రావు నెల్లూరు

మల్లబడు
ఎల్లబడు
ఎండకి విలావిల్లాడిన విత్తనం తొలకరికి చల్లబడు
-అభిషేక్, హైదరాబాద్

వాహిని
గేహిని
సృష్టిలో కవితాకళ సర్వదా సర్వథా జగన్మోహిని!'
-ఎన్.ఆర్.తపస్వి చెన్నై

చరణం
కరణం
నడకలో నడతలో తీసుకోవాలి పెద్దల అనుకరణం
-కామేశ్వరి వాడ్రేవు హైదరాబాదు

జాతకం
పాతకం
అమాయకులను బుట్టలో వేసుకునే జ్యోతిష్యుల
ఘాతకం...
-పంతుల లలిత-నీలాంజన, విశాఖపట్నం

తెగింపు
కవ్వింపు
సమసమాజ స్థాపనలొ ఆరాచకాలకు పలకాల్సిందే
ముగింపు
-కాశీ మూర్తి హైదరాబాద్

ఉత్కృష్టము
నికృష్టము
మానవజన్మ ఎత్తడానికి మనకెంతో ఉండాలి
అదృష్టము
-బెన్నూరి వనజాక్షి హైదరాబాద్

జపిస్తారు
తపిస్తారు
కోరదగని కోర్కెలు -తీరడం లేదని పరితపిస్తారు
-కె. చెంచలరావు, ఒంగోలు

పథ్యం
నేపథ్యం
నిలకడలేని ప్రేమబంధం ఎప్పటికైనా,విడిపోవడం
తథ్యం
-వై.పద్మ, హైదరాబాద్

ధర్మము
కర్మము
పాపపుణ్యాల విచక్షణలోనే ఉన్నది జీవిత మర్మము
-ఎస్ ఘటికాచల రావు, చెన్నై

అరణాలు
భరణాలు
నవవధువుల మరణాలు కట్నకానుకలు, అత్తింటి
వేధింపులు కారణాలు!
-గోపరాజు వెంకట సూర్యనారాయణ హైదరాబాదు.

తురాయి,
కిరాయి,
వేదం అంతం, తుదకు పుడమే పరాయి!
-లింగాల యుగంధరాచారి, మదనపల్లె

నిత్యము
సత్యము
మంచికి మంచి చేయడమే బుధజనుల కృత్యము !!
-యన్.కే. నాగేశ్వరరావు, పెనుగొండ.

మతి
శ్రీమతి
అనుకూలతే మగవాడికి లభించే జీవనసాఫల్యనీ
బహుమతి.
-అల్లంరాజు రాధాకుమార్ (రాధాయి) హైదరాబాద్.

వివాదం
విషాదం
కొంతమందికి వేరేవారి ప్రమాదంలో
కనిపిస్తుంది వినోదం.
-డాక్టర్. షహనాజ్ బతుల్ హైదరాబాద్

విధిపోటు!
వెన్నుపోటు!
అన్నిటినీ ఎదుర్కొనుటకు చేయి సాహిత్యపు
కలంపోటు!
-యలమర్తి మంజుల విశాఖపట్నం

కడాయి
బడాయి
పంతాలకు పట్టుదలకు పోయి పెట్టుకోకు
లడాయి
-కానుకొలను లక్ష్మీ సీత హైదరాబాద్

నీడ
జాడ
దేశాన్ని ప్రేమించడంతోనే మనకు వదులుతుంది
పీడ
-రావెల పురుషోత్తమరావు అమెరికా

మనోవాణి
స్వరవాణి
సాంకేతికాల పోకడల్లో సంకల్పనీ సారధి -
చరవాణి
-శ్రీవాణి, తెనాలి.

దర్శనం
సందర్శనం
అక్రమాలు..అరాచకాలు అత్యాచారాలు
రాక్షసత్వానికి నిదర్శనం
-రాయవరపు సరస్వతి చోడవరం,అనకాపల్లిజిల్లా

సక్రమం
అక్రమం
ప్రభుత్వసాయంకి గండికొట్టే దళారులు
దివ్యాంగులపై పరాక్రమం
-అచ్యుతుని రాజ్యశ్రీ, హైదరాబాద్

తెలంగాణ అస్తిత్వ సాహిత్యం -వర్తమాన సందర్భం

తెలంగాణ రచయితల సంఘం పదేళ్ళ సాహిత్య సభలు విజయవంతం

సభలో ప్రసంగిస్తున్న డా॥ నందిని సిధారెడ్డి.

ప్రత్యేక ఆలోచనా విధానం కలిగి, తెలంగాణా రచయితలను కలుపుతూ, ప్రోత్సహిస్తూ తనదైన సరళిలో శాఖలు శాఖలుగా తెలంగాణ జిల్లాలలో విస్తరించిన తెలంగాణ రచయితల సంఘం ప్రధానంగా తెలంగాణ సోయితో పనిచేస్తున్నది. సాహిత్య ప్రక్రియలలో వర్క్ షాపులు,పుస్తక ప్రచురణలు,పుస్తక పరిచయాలు,ముద్రణలు చేపట్టింది. తెలంగాణ కవుల రచనలపై ,సాహిత్య ప్రక్రియలపై,భాష మొదలైన అంశాల పట్ల విస్తృతంగా పని చేస్తున్నది.రచయితలకు అండదండలుగా నిలుస్తున్నది .తెలంగాణ సాహిత్యం యొక్క ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేస్తూ వస్తున్నది. తెలంగాణ అస్తిత్వ సాహిత్యం -వర్తమాన సందర్భం యొక్క ప్రాధాన్యత కల్లి 2024-డిసెంబర్ నెల ఎనిమిదో తేదీన ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఏడున్నర వరకు రవీంద్ర భారతి సమావేశ మందిరం హైదరాబాదు వేదికగా **పదేళ్ల సాహిత్య సభలు- సదస్సు**ను నిర్వహించింది.

సభలో ఈ మధ్యకాలంలో అమరులైన సాహితీవేత్తలు జంగా వీరయ్య గారు,ఉప్పల నరసింహం,వడ్డేపల్లి కృష్ణ, అమరేశం రాజేశ్వర శర్మ, ఆయాచితం నటేశ్వర శర్మ,మండల స్వామి,పరిమళా సోమేశ్వర్, గుమ్మన్నగారి బాల శ్రీనివాసమూర్తి తెలంగాణ కవులు రచయితల స్మృతిని తలచుకున్నది. రచయితల సంఘం సభలో రెండు నిమిషాలు మౌనం పాటించింది, సదస్సును ప్రారంభించింది.పాల్కురికి నుండి మొదలైన తెలంగాణ ఉద్యమాల చరిత్రను అస్తిత్వాన్ని తెలుపుతూ సభా ప్రారంభం కావటం సంఘం యొక్క ఆశయాన్ని తెలుపుతుంది.ఉదయం 11గం. లకు ప్రారంభమైన ప్రారంభ సమావేశానికి ఘనపురం దేవేందర్ స్వాగత వచనాలు పలికారు.డాక్టర్ నాళేశ్వరం శంకరం సభా అధ్యక్షత వహించారు.అధ్యక్షోపన్యాసం చేసారు.

ఈ సందర్భంగా నాళేశ్వరం శంకరం పలు అంశాలను ప్రస్తావించారు. అందరం తెలంగాణ బిడ్డలమే. తెలింగాల మధ్యగల భూభాగంలో జన్మించిన వాళ్లు అందరూ ఒకటే అనే భావన వ్యాప్తి చేయటంలో కలుపుకోవటంలో సంఘానికి బాధ్యత ఉన్నది. సాహిత్య పరంగా ఉద్యమాలతో ప్రారంభమైన సంఘం. తెలంగాణ ఉద్యమం వచ్చిన తర్వాతనే రాజకీయ ఉద్యమాలు ప్రారంభమైనాయి.తెలంగాణ సాహిత్య ఉద్యమానికి ప్రధానమైన కర్త నందిని సిధారెడ్డి. తెలంగాణ ఉద్యమంలో 165 సాహిత్య సంఘాలను కలిపి కూడలిని చేసిన మిత్రులలో మార్గదర్శి నందిని సిద్ధారెడ్డి.రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎప్పటికీ ఒక అస్తిత్వం ఉండాలని, పాత సంఘాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాలనే భావన తనకు రావటంతో మేమంతా ఆనంద పడటంతో తెలంగాణ రచయితల సంఘం ఏర్పడింది.ఈ సంఘం పదేళ్ల నుంచి కొనసాగుతుంది. ప్రధానంగా తెరసం అస్తిత్వాలలో సామాజిక అస్తిత్వం ప్రధానమైంది. అందులో తెలంగాణ అస్తిత్వసాహిత్యం వర్తమాన సందర్భం ఇవాళ చాలా అవసరం అని భావించడవలన ఈ సదస్సు జరుగుతున్నదని డా.నాళేశ్వరం శంకరం సభా ప్రారంభంలోనే ధ్యేయాన్ని విడమర్చి చెప్పారు. ఆత్మీయతకు మానవ సంబంధాలకు,పట్టింపుకు ప్రాధాన్యతను ఇచ్చే లక్షణం ఉండటం వలన జంగా వీరయ్య చనిపోయిన సందర్భంగా డా.నందిని సిధారెడ్డి అన్ని ప్రాంతాల తెరసం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను

తెలంగాణ కవుల రచనలపై , సాహిత్య ప్రక్రియలపై,భాష మొదలైన అంశాల పట్ల విస్తృతంగా పని చేస్తున్నది. రచయితలకు అందదండలుగా నిలుస్తున్నది

కలిసి ఒక పెద్ద మొత్తాన్ని డిపాజిట్ చేయటం, అందులో భాగంగానే బిల్లా మహేందర్ పుస్తక రూపంగా తెచ్చిన **"ఇల్లు"** ని ఈ సభలో ఆవిష్కరించ బోవటం ఒక ప్రత్యేకత.ఈ సందర్భంగా నాళేశ్వరం శంకరం, వి. శంకర్ తెలంగాణ ఉద్యమ సందర్భంగా వేసిన 111 ప్రశ్నల ప్రాధాన్యతను నాళేశ్వరం శంకరం మరోసారి గుర్తు చేశారు. కార్యదర్శి నివేదికలో డా॥ వి.శంకర్ పదేళ్ల రచయితల సంఘం కృషిని ఆవిష్కరించారు. అట్లానే తెలంగాణ రచయితల సంఘం జిల్లా శాఖలు చేస్తున్న సాహిత్య కృషిని తన నివేదికలో ప్రస్తావించారు.

ప్రారంభ సమావేశంలో ప్రసంగించిన పరాంకుశం వేణుగోపాల స్వామి ప్రస్తావించిన పరిశీలనాత్మక అంశాలు ఆలోచింపదగినవి. భావజాలాన్ని కంట్రోల్ చేయటానికి వలసవాదులు ఆధిపత్య శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ ప్రయత్నాన్ని తిప్పి కొట్టడం అనేది మలిదశకు ముందు జరగలేదు. తెలంగాణ రచయితల సంఘం మిగతా సంఘాలకన్నా భిన్నమైంది. తెరసంకి తెలంగాణ సోయి ఉన్నది ఇది గొప్ప విషయం . ఒక స్పష్టత లేకుండా పనిచేసిన సంఘాలు ఉన్నాయి తెరసం అలా కాదు ఈ సందర్భంగా తెరసం ఒక ఆశ దీపం వలె కనిపిస్తున్నది. కనుక ఇంకా బరువు బాధ్యతలు పెరుగుతాయని చేసిన ఒక సూచనను రచయితల సంఘం స్వీకరించింది.

భావజాలాన్ని నియంత్రించటం అసెంబ్లీపై పట్టు సాధించటం బట్టి పద్ధతులను అనుసరించిన వాళ్లు ఉద్యోగాలలో ఇట్లా అన్ని రంగాలలో ఆదిపత్యం వహించారు.ఇక్కడ ఒక తాబేదారు వర్గం మొదలైంది. తెలంగాణ ప్రాంతం కల్లోలితంగా తయారైంది. విభజించి పాలించే సిద్ధాంతాన్ని అమలు చేశారు.ఎవరి గురించి నేను పోరాడుతున్నానో వాళ్ల నా శత్రువులు కారు.ఎవరి పక్షాన పోరాడుతున్నానో వాళ్ల నా మిత్రులు కారు అన్న విధంగా పరిస్థితులు ఏర్పడ్డాయి నా పోరాటం నాది కాదని దీని అర్థం. అంతగా నియంత్రణ జరిగింది. ఉద్యమం రాకుండా భావజాలాన్ని శాసించారు. కవులు రచయితలు ముందుకు వచ్చినపుడు కౌంటర్లు ప్రారంభించారు కొత్త వాదనలు తెచ్చారు. ఉద్యమం విజయవంతం అయింది అంటే ప్రజల కు భావజాలం తోడైంది మీడియా నిరాశ ప్రచారం చేయడం వలన ఆత్మహత్యలు జరిగాయి సిధారెడ్డి వంటి వాళ్లు భావజాల వ్యాప్తి చేశారు ఆదిపత్య భావజాలాన్ని తిప్పి కొట్టడం జరిగింది. తెలంగాణ వచ్చినప్పటికీ సాధికారికత లేదంటే ఉద్యమ సంఘాల వైఫల్యం అని ఈ ప్రసంగంలో పరాంకుశం వేణు గోపాలస్వామి స్పష్టపరిచారు. భావజాల వ్యాప్తిలో లోపాలను గుర్తించారు.మన జెండా మనం పట్టుకుని పోతుంటే ఎదుటి వాళ్లు అదే జెండా పట్టుకొని రావటం ప్రమాదకరమైన ఒక సందర్భాన్ని ,తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో పదవులు అలాంటి కొన్ని వ్యతిరేక శక్తులే దక్కించుకోవడం ఆశ్చర్యకరమైన సందర్భాన్ని ఉటంకించారు. ఈ సందర్భంగా వేణుగోపాల స్వామి సూచనల్లో నిరంతర భావజాల వ్యాప్తి, సమీకృతమై ఉండటం వ్యవస్థీకృతంగా ఆర్గనైజ్డ్ గా ఉండటం స్పష్టంగా ముందుకు పోవడం సమాజ నిర్మాణంలో తెలంగాణ సోయి కోసం పని చేయటం ఐడియా లాజికల్ వార్ కీలకమైనవి. ఈ సెషన్ లో ప్రముఖ దిగంబర కవి నిఖిలేశ్వర్ సందేశాత్మకంగా ఉపన్యసించటం విశేషం. తెరసం ప్రజల పక్షాన మాట్లాడుతున్నదని చెప్పారు.ఆ రోజుల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు విడిపోకూడదనే సెంటిమెంట్ వెంటాడిందని, ఆదివత్యం పక్షపాతం వల్ల తెలంగాణకు అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఒక పునరుజీవనం జరిగిందని ఒక వెతుకులాటను సభ ముందు ఉంచారు.తెలంగాణ రచయితల సంఘం స్థానికతను పట్టించుకుని పని చేస్తున్నదని,

డా॥ వి.శంకర్ రచించిన 'నిశిత సాహిత్య వ్యాసాలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన డా॥ కాశీం.



'ఇల్లు' కవితా సంకలనం ఆవిష్కరించిన బైస దేవదాసు.



'అక్షర సంచారం' పుస్తకాన్ని ఆవిష్కరించిన డా॥ నాళేశ్వరం శంకరం.



'పచ్చబొట్టు' పుస్తకాన్ని ఆవిష్కరించిన డా॥ నందిని సిధారెడ్డి.

గతంలో ఈ స్పృహ లేదని ఇది గొప్ప పరిణామంగా ప్రస్తావన చేశారు. తెరసం ఇదే గురుతర బాధ్యత ని నిబద్ధతని కొనసాగించాలని ప్రజల పక్షంగా ఉండాలని సాహిత్యాన్ని వివిధ భాషలలోకి తర్జుమా చేసే అనువాదాలు నిర్వహించాలని మనోగతాన్ని విడమచారు.

ఆత్మీయ అతిథులు డా.నందిని సిధారెడ్డి తెలంగాణ అస్తిత్వ సాహిత్యం ఏమిటి? వర్తమాన సందర్భంలో పాత్ర ఏమిటి? కర్తవ్యం ఏమిటి? ప్రధానంగా చర్చించుకోవడం కోసం సభలు నిర్వహించుకుంటున్న ప్రస్తుత నేపథ్యాన్ని కర్తవ్యాలను ప్రసంగంలో భాగం చేశారు. తెలంగాణ ఉద్యమం నుండి ఇవాళటి వరకు జరుగుతున్న పరిస్థితులను విశ్లేషించటం ప్రధానమైన అంశమైంది. డా. నందిని సిధారెడ్డి ప్రసంగంలో-తెరసం ఏర్పాటు నాటికి ఒక సంఘం తెరవే ఉన్నది. రాష్ట్ర సాధనకు ఓ సంఘం ఉండాలన్న పట్టుదల తో మంజీరా రచయితల సంఘంతో పాటు అట్లా ప్రారంభం కావడం జరిగింది. కరీంనగర్ లో ప్రణాళిక ఏర్పరచుకోవటం వరంగల్‌లో సభ ఏర్పాటు చేసుకోవటం అందులో కాళోజి ప్రారంభ ఉపన్యాసం చేయటం ఒక ప్రణాళిక బద్ధమైన ముందడుగు కు నిర్మించుకున్న దారి. రాజకీయ నాయకత్వాన్ని కాపాడుకోవటం కూడా ముఖ్యమైంది. అట్లా నిబద్ధతగా ఉండటం వలన తెలంగాణ వచ్చింది. తెలంగాణలో అస్తిత్వ నిర్మాణం జరగాలనేది కీలక భావన.ఈ దిశలోనే దాశరథి సినారె విశాలాంధ్ర ఏర్పడిన తర్వాత వాయిదా వేసిన సంఘాన్ని తీసుకొని అందరి నిర్ణయంతో నిర్మాణాత్మకత వైపు ఈ విధంగా వెళ్లడం జరుగుతున్నది. ఇవాళ తెలంగాణ అస్తిత్వంతో మిగిలింది తెరసం ఒక్కటే. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలు తొలగించబడుతున్నాయి .సామరస్య చిహ్నాలు తొలగించబడుతున్నాయి. పాలపిట్ట అక్కర్లేదు అంటున్నారు చివరకు బతుకమ్మ కూడా అక్కర్లేదన్న దగ్గరికి వచ్చింది. తెలంగాణ తల్లి ఒక అస్తిత్వ చిహ్నం. చారిత్రాత్మకమైన సందర్భం. మద్రాసు నుంచి విడిపోయినప్పుడు ఆంధ్రమాత వచ్చింది.1952 తర్వాత ఒకటైనప్పుడు ఆంధ్రమాత సరిపోదు గనుక తెలుగు తల్లి వచ్చింది. తెలంగాణ వాళ్ళముగా మనం ఎప్పుడూ ఏమి అనలేదు. తెలుగు తల్లి ముక్కలవుతుందని వాదన ముందుకు తెచ్చినప్పుడు ఆవిర్భవించిన తల్లి ,తెలంగాణ తల్లి.తెలంగాణ చిహ్నాలు,ఉత్పత్తి సంస్కృతి కలిపిన రూపం ఒక ఆరాధన రూపం తెలంగాణ భావనలకు ప్రతీక.రాజకీయ సంకేతాలు చూపే చిత్రాలు ఏ సందేశం ఇస్తాయి కనుక వర్తమాన సందర్భంలో తెలంగాణ అస్తిత్వంతో స్పృహతో ఉండటం అవసరమా కాదా? అని సంధించిన ప్రశ్న తెలంగాణ రచయితల హృదయాలలో నాటుకుంటుంది. అందుకే మాట్లాడే సంఘం తెరసం .తెలంగాణ రచయితల సంఘం గురించి ఒక స్పష్టతను ప్రకటిస్తూ, డా. నందిని సిధారెడ్డి తెరసం ప్రభుత్వ పక్షం కాదు,ప్రతిపక్షం కాదు,ప్రజల పక్షం గా విధానాన్ని చెప్పారు. తెలంగాణ కవులకు రచయితలకు ఏనాడు వస్తువు గొడవ లేదు అని,హృదయావిష్కరణ కన్నా శిల్పం లేదని,దిగుమతి చేసుకున్నది, అయోమయ స్థితి గలది శిల్పమే కాదని నాడీ కొట్టుకోవటం అనే జీవ లక్షణం రచనకు ఉండాలని స్పష్టతలను ఆవిష్కరణ చేశారు.తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం -మొత్తం సాహిత్య సభలకు శీర్షికగా నిర్ణయించటం లో వర్తమాన సాహిత్య కర్తవ్యాన్ని ,ప్రాధాన్యతలను ఒక్కొక్క అంశంగా దండ గుచ్చినట్టు చెప్పటం సభను ఆలోచింపజేస్తున్నది.

కందుకూరి శ్రీరాములు తెరసం రాష్ట్ర సభలకు అభినందన సందేశం తెలిపారు.రచయితల సంఘం కృషిని తెలిపారు.భోజనానంతరం సాహిత్య సదస్సు లో తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం పరిశోధనాత్మక అంశాలను ప్రస్తావనకు తెచ్చింది. బెల్లంకొండ సంపత్ కుమార్ స్వాగత వచనాలతో ప్రారంభమైన ఈ సభకు పొట్లపల్లి శ్రీనివాసరావు సభా అధ్యక్షత వహించారు. తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం -సాహిత్యం అంశంపై ఆచార్య సి. కాశీం ప్రసంగం చేశారు.1996లో ప్రారంభమై 2014లో ఆగిపోయామా ? లేదా, 2024లో కూడా చైతన్యంతో ఉన్నామా అని చూసుకోవటమే వర్తమానమని సభకు తోవ తీశారు.ఏ సమాజానికైనా అస్తిత్వం ఆక్సిజన్ వంటిది అని చెప్పటంతోనే ప్రసంగాంశం ఆసక్తిని కలిగిస్తున్నది.ఏ మనిషి చైతన్యమైనా ఆ మనిషి అస్తిత్వమే నిర్ణయిస్తుందని ఉల్లేఖించారు. తమిళనాడు వలె తెలంగాణకు బలమైన అస్తిత్వం ఎందుకు లేదనే విషయం మాట్లాడుకోవాలని తన ప్రసంగంలో సైదాంతిక భూమికను స్థాపించారు. సమ్మక్క సారక్క నుండి సురవరం దాకా పోరాడుతున్న తెలంగాణ ఏనాడూ వెన్ను చూపలేదు.స్థానియ అస్తిత్వానికి భాష ప్రధాన పాత్ర ఎలా పోషించిందో, పాల్కురికి , గోన బుద్ధారెడ్డి ప్రజల భాషను తీసుకొని ఎలా రాశారో, వ్యష్టి నుంచి సమిష్టి వైపు సమాజ అస్తిత్వవేదన కోసం సంఘర్షణ పడటం త్యాగం చేయటం దాకా అస్తిత్వం వెనక గల బలమైన సైంధంతికతను ఆధార భూతంగా వివరణ చేశారు.

తెలంగాణ ఏ విధంగా బలంగా ఉన్నదో భావజాలాన్ని నిర్మించిందో ఆచార్య కాశీం వివరించారు.అస్తిత్వం అంటే ప్రాంతీయ సాహిత్యం రాజకీయం ఆర్థికం భాష అన్ని వ్యక్తం అవుతాయన్నారు.సురవరం ప్రతాపరెడ్డి ఆనాడే వేదన చెంది గోలకొండ సంచిగా తెచ్చారని వివరణ చేశారు. ఆధిపత్య శక్తులు ప్రజల స్థానిక ప్రమాణాలను నిరాకరిస్తాయి.తెలంగాణ పోరాటం సామాజిక జనగానం.దీని వెనక సైదాంతిక కృషి ఉన్నది.ఏ ప్రజా వ్యతిరేకత ఎక్కడ జరిగినా, స్పందించేది తెలంగాణ నే.కాళోజీ జయశంకర్ జనార్ధన రావు గారు సుదీర్ఘ పోరాటం చేయటం వల్ల తెలంగాణలో పౌర సమాజం ఏర్పడింది.నాగళ్ళు మోసిన వాళ్లు తుపాకీలు వోసారు.మూడో ప్రపంచ దేశాలు రైతాంగ విప్లవం వైపు నడుస్తాయనే సూత్రం అప్పటివరకు తెలవని దశలో తెలంగాణ నిరూపణ చేసిందనే చారిత్రిక పోరాట సందర్భాన్ని ఆవిష్కరించారు..ఆ ఆకాంక్షల ప్రకారంగా తర్వాతి రోజులలో ఒక డిజైన్ రూపొందిందా?అని ఆలోచనత్మకమైన ప్రశ్న వేశారు.ఇందిరా పార్క్ ధర్నా చౌక్లు ఎందుకు మూతపడ్డాయి?విచారరంగం ఎందుకు నిర్లక్ష్యానికి గురైంది?బోనాలు బొడ్రాయి బతుకమ్మలోకి వైదిక సంస్కృతి ఎలా చొరబడుతున్నది?మనకు మీడియా ఉన్నదా?భావవ్యక్తీకరణ ఎట్లా ?సాహిత్య విమర్శలో కొత్త ప్రమాణాలు వచ్చాయా? ఇవన్నీ వర్తమాన సందర్భంలో ఆలోచించదగిన పలు అంశాలు గా ఆచార్య సి.కాశం కర్తవ్యాన్ని ప్రసంగంలో పొందుపరిచారు .

తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం సంస్కృతి అంశాన్ని కొల్లాపురం విమలగారు ఆవిష్కరించారు.సంస్కృతిని ఉమ్మడి కార్యాచరణగా చెప్పారు.మన సంస్కృతిలో స్త్రీల పట్ల వివక్షత ఉన్నదని గ్రహించానని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఇల్లు వాకిలి వదిలి స్త్రీలు ఉద్యమంలో పాల్గొన్నారు అయినప్పటికీ స్త్రీల భాగస్వామ్యం లేదని పేపర్ స్టేట్మెంట్లు రావడం భాగస్వామ్యాన్ని నిరాకరించే సంస్కృతిగా చెప్పారు.సంస్కృతి అంటే ఏమిటంటే, సంస్కృతి జీవిత భౌతిక బౌద్ధిక ఆధ్యాత్మిక అన్ని రంగాలను ప్రభావితం చేసేదిగా నిర్వచించారు. సంస్కృతి జీవనంలో భాగం.అందులో తెలంగాణ స్త్రీల అస్తిత్వం ఏమిటంటే లక్షలాదిమంది స్త్రీలు ఉద్యమంలో పాల్గొన్నారు. స్త్రీల అస్తిత్వం ప్రశ్నగా మారిన పలు సందర్భాలను ప్రస్తావిస్తూ ఆలోచింపచేశారు. స్త్రీలు అంటే కేవలం వంటలు పోషించటం కేరింగ్ తీసుకునే వాళ్ళు గానే చూడటం ఆ భావన కల్పించడం వలన అలాగే వాటికి అనుగుణమైన విలువలు ఏర్పడ్డాయి. స్త్రీ ఒక ఆస్తిగా మారింది. అస్తిత్వాన్ని తొక్కేశారు.మహిళను పతివ్రతగా ఏర్పరచడం కూడా ఒక భావననే అని చెప్పారు.

ఆచార్య బాణాల భుజంగారెడ్డి గారు తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం -భాష అంశాన్ని అస్తిత్వం సంస్కృతిలో భాగంగా చెప్పారు. ఆలోచనత్మకంగా ప్రసంగించారు.నీళ్లు నిధులే కాదు భాష మన ఐడెంటిగా ఔన్నత్యాన్ని స్థాపించారు. తెలంగాణ భాషని వాడటం చాలా ముఖ్యం మని అస్తిత్వ భావనాలను ప్రకటించారు. కనుక భాష పట్ల చిన్నచూపు హేళన వెటకారం జరిగిన సందర్భాలను నిలదీయాలన్నారు.మనది మాండలికం కాదు భాష . అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. ఫ్యూర్‌గా భాష ఎక్కడా లేదు భాషలో ఇతర పదాలు రావడం సుసంపన్నం కావడం ఒక మంచి లక్షణం .వేరే భాష పదాలు వచ్చి కలవటం తప్పు కాదు. అంతలోనే భాష నశించటం అని చెప్పటం సరియైనది కాదు.తెలుగు భాషకు ప్రభుత్వాలు చేసింది శూన్యం అనే పరిశీలనను సభ ముందు ఉంచారు. .తెలంగాణ పురం అనేది ఒక పురమే ఉంది.తెలంగాణకు ప్రాచీన చరిత్ర ఉన్నది .భాషకు ఒక చారిత్రక క్రమం ఉన్నది. అయినప్పటికీ ఒకే పదకోశం వచ్చింది వ్యక్తిగతమైనవి చిన్నచిన్నవి నిఘంటువులు వచ్చాయి.తెలంగాణ నిఘంటువు ప్రామాణికంగా ఉండాలి అన్నారు.అందులో భాషకు పదాలకు సంబంధించిన విశేషాలు ఉండాలి .ఆనాటి స్వరాష్ట్రంలో ఆధిపత్యవాదులు తెలంగాణ భాషను మాండలికమనే అన్నారు.సిపి బ్రౌన్ తెలంగాణకు రానేలేదు .అక్కడివాళ్లు భాషకు సంబంధించి ప్రామాణిక త ఎట్లా నిర్ణయిస్తారని ఆలోచనత్మక ప్రశ్న సంధించారు.తెలుగు మనది ఆంధ్ర భాష వాళ్ళది .హర్యానా పలె తెలుగు ఆణెము అనే వ్యవహారం ఉన్నది. తెలుగులు రెండు అయినప్పటికీ నష్టం లేదు అలా ప్రపంచంలో భాషలు ఉన్నాయి. ప్రభుత్వానికి భాషకు సంబంధించిన పాలసీ ఒకటి ఉండాలి. నిర్లక్ష్యం ఉండకూడదు అని చెబుతూ భాష అభివృద్ధికి మూడు అంశాలను సూచించారు.అవి ఒకటి భాషాభివృద్ధికి లిపి సంస్కరణ,రెండు ప్రామాణికత,మూడు ఆధునికరించటం. ఆసక్తిగా సాగిన ఈ సెషన్ సాహిత్య సదస్సుకి డాక్టర్ పొన్నాల బాలయ్య వందన సమర్పణ చేశారు.

సాహిత్య సదస్సు తర్వాత జరిగిన పుస్తకావిష్కరణ సభకు డాక్టర్ జి డి రమేష్ స్వాగత వచనాలు పలికారు. సభను బిల్లా మహేందర్

స్త్రీలు అంటే కేవలం వంటలు పోషించటం కేరింగ్ తీసుకునే వాళ్ళు గానే చూడటం ఆ భావన కల్పించడం వలన అలాగే వాటికి అనుగుణమైన విలువలు ఏర్పడ్డాయి. స్త్రీ ఒక ఆస్తిగా మారింది. అస్తిత్వాన్ని తొక్కేశారు.

నిర్వహించారు. ఇల్లు కవితా సంకలనం-సంపాదకత్వం కీర్తిశేషులు జంగ వీరయ్య పుస్తకాన్ని బైస దేవదాసు ఆవిష్కరించి తన అనుభవాలను కష్టసుఖాలను ,జీవన నేపథ్యాలను జోడిస్తూ ఇల్లు ప్రాధాన్యతను వివరించారు.ఇల్లు ఒక కల అనుకుంటాం కానీ ఆ కల వెనుక మిగిలి ఉన్న కన్నీళ్లు ఎంతటి వేదనాభరితమైనవో ప్రసంగించారు. **నిశిత** డా.వి శంకర్ సాహిత్య వ్యాసాలను ఆచార్య సి కాశీం ఆవిష్కరించారు.సాహిత్య వ్యాసాల ప్రాధాన్యతను వివరించారు. మూడో పుస్తకం పచ్చబొట్టు కవితా సంపుటి.ఈ కవితా సంపుటిని డా॥ నాళేశ్వరం శంకరం .జి.నరసింహ స్వామి ఘనపురం దేవేందర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య నరాల సుధాకర్ ఐదుగురు కవులు రచించారు ఈ కవితా సంపుటిని డా. నందిని సిధారెడ్డి ఆవిష్కరించారు. ఐదుగురి కవుల సంకలన ప్రాధాన్యతను ఆవిష్కరించారు. ఐదుగురు కవులు రాసిన కవితల గురించి చెబుతూ కవితలు చదివి వినిపించారు. నాల్గవ పుస్తకం జంగ వీరయ్య రచించిన అక్షర సంచారం కవిత్వాన్ని డా॥నాళేశ్వరం శంకరం ఆవిష్కరించి మాట్లాడారు.చివరి సెషన్ గా జరిగిన కవి సమ్మేళనం తిరిగి మూడు దశలుగా కొనసాగింది. తెలంగాణ జిల్లాల నుండి వచ్చిన కవులు సదస్సు ప్రారంభం నుండి చివరి వరకు ఉండి కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. తెలంగాణ రచయితల సంఘం నిర్వహించిన పదేళ్ల సభలు ఈ తెలంగాణ అస్తిత్వ సాహిత్యాన్ని వర్తమాన సందర్భాన్ని శిఖరాయమానం చేశాయి. ●

నాటి తరం వారి కథలు నేటి తరానికి

కథల వంతెన

1974లో రాసిన కథ



కొక్కొరోకో

కథ

"ఎవరైనా పేదవాళ్ళింటికెళ్ళి గుడ్లు పెడితే? వాళ్ళా గుడ్లమ్ముకొని హాయిగా బతుకుతారు. బ్రతికినంతకాలం తనను బంగారంలా చూసుకుంటారు" అనుకుంది కోడి.

గాంధి, గౌతముడు పుట్టిన పుణ్య బూమి భారత భూమిలో ఒకానొక సంధ్యా సమయంలో బుట్టలో కోడి దాని కొడుకు పుంజు హాయిగా పడుకున్నాయి. అది అన్ని సౌకర్యాలున్న ఆరంతస్తుల బంగళా. అందులో వుండేవాళ్లు ఆ బంగళా హెూదాకు తగ్గ వాళ్లే– బంగళాలో ఎయిర్ కూల్డు గదిలో ముసలికోడిని దాని కొడుకు పుంజును బుట్టలో పెట్టారు. తల్లి కోడి ఈకలన్నీ వూడి పండ్లూడి నెత్తినెరిసి ముసలమ్మలా వుంది. దాని కొడుకు ఎర్రగా బుర్రగా బంగారం పూయబడినట్లు ముద్దు పెట్టుకునేట్లుంది పుంజు. దానికి "కొక్కొరోకో" అని కూసే వయసొచ్చింది. దాని గోళ్లు పులి గోళ్ళులా వున్నాయి.

యజమాని ఆ పుంజును 'జిమ్మి' అని, కుక్కను 'జాకీ' అని ముద్దుగా పిలుస్తాడు. చేతితో గింజలు పట్టుకుని వేస్తూ అది తింటుంటే పడుచు పెళ్లాన్ని చూసినట్లు చూస్తూ, ఆనందిస్తు ఈజీ చైర్‌లో పడుకుంటాడు. ఆ యజమాని తనను అంత గారాబంగా ఎందుకు సాకు తున్నాడో ఆ పుంజుకు ఎంత ఆలోచించినా బోధపళ్లేదు.

"అమ్మా" అంది బుట్టలోని పుంజు.

"ఊఁ" అంది ముసలి కోడి.

"ఈ యజమాని ఎంత మంచి వాడమ్మా"

"ఊ!"

"మనకు హాయిగా తిండి పెడుతున్నాడు"

"ఊఁ"

"మనకు తిండి లేకపోతే అంగడినుండి మంచి మంచి పదార్థాలు తెచ్చిపెడుతున్నాడు గదూ?"

"ఊఁ"

"మనకు రోగాలు రాకుండా ఇంజక్షను చేయిస్తున్నాడు. మనమంటె ఎంత ప్రేమ?"

"ఊఁ" దాని అమాయకత్వానికి నవ్వుకుంది.

"మనకు వేడి చేస్తుందని ఎయిర్ కూల్డు గదిలో పెట్టారు గదూ."

"ఊఁ"

"ఈ యింటి మనుషులు ఎంత మంచి వాళ్ళమ్మా?"

"ఊఁ" బాధగా మూల్గింది ముసలికోడి.

"వీళ్ళింటికి ఈ రోజూ బంధువు లొచ్చారుగదా?"

"ఊఁ"

"వాళ్లు మనకేసి ఎంత ఆపేక్షగా చూస్తున్నారు?"

"ఊఁ"

"లోకంలో మను షులంతా యింత మంచి వాళ్ళేనా?"

"ఊఁ"

"ఊహూఁ నువు చెప్పవు. అన్నిటికి ఊ అని నన్ను విసిగిస్తావు. వీళ్ళు మనకెందుకు తిండి పెడుతున్నారో నే చెప్పనా" అంది జుట్టు నిక్క పొడిచి సర్వం తెలిసిన దానిలా పుంజు.

"నేను వేకువజామున్నే లేచి కూత కూస్తాను. వీళ్ళందరిని మేలుకొలుపుత. వీళ్లయింట్లో పురుగు పుట్రా లేకుండా మనం శుభ్రం చేస్తున్నాం. నువ్వు గుడ్లు పెడ్తున్నావు. అందుకే వాళ్ళు మనకు తిండి పెట్టేది" పుంజు గర్వంగా అంది. దాని అమాయకత్వానికి ముసలికోడి నవ్వుకుంది.

"ఓసి పిచ్చి మొద్దూ నువ్వు కూత కూయగానే వేకువ జామునే లేచి పొలాలకు వెళ్ళే రైతు లెవరు లేరిక్కడ. ఈయన పెద్ద కాంట్రాక్టరు, లక్షలున్న వాడు. మనం వాళ్ళ నిద్రపాడు చేస్తున్నామని విసుగుకుంటున్నారు. వాళ్ళు ఏ టైముకు లేవాలంటే ఆ టైముకు గణగనా మ్రోగే అలారం టైం పీసులున్నాయి."

"వీళ్లయింట్లో తినడానికి పురుగు ల్లేవు, చెదల్లేవు. ఇవి మట్టిగట్టిన గోడ లు కావు. సున్నం, సిమెంట్, నాపరా ళ్ళతో ధగధగ మెరిసిపోతున్నాయి. మనం పెంట వేసి యిల్లు పాడుచేస్తున్నామని పనిమనిషి ఒక్కటే విసుక్కుంటుంది."

తల్లి సమాధానం విన్నపుంజుకు ఏమీ బోధపడలేదు.

"మరి మనకు నీళ్ళు తిండెం దుకు పెడుతున్నట్టు?" తొలిసారి ఓటెయ్యబోయేవాడు అడిగినట్లుందా ప్రశ్న.

"ఏవో" తల్లి ముక్తసరిగా సమాధానం చెప్పింది.

రేపే నిన్ను వాళ్లబలిచేసి ముక్కలు ముక్కలుచేసి నమలుతారని చెబితే తన బిడ్డ ఎంత బాధపడిపోతుందో? కనీసం ఈ ఒక్క రాత్రైనా హాయిగా వుండనివ్వమని తల్లి కోడి మనస్సులో బాధపడింది.

చనిపోయేముందు రోగి నాడిని చూసిన డాక్టర్ "ఫర్వాలేదు" అన్నట్లుందా కోడి ఆలోచన.

"అమ్మా! ఏడుస్తున్నా వెందుక మ్మా?" తల్లి కన్నీళ్ళను చూచి పుంజు అడిగింది.

"ఏం లేదు"

"నీ కడుపున నేనొక్కదాన్నేనా పుట్టింది. నా తోబుట్టువులు లేరా?"

"ఊహూఁ"

"నీ వెప్పుడూ యింతే"

ఈ మనుషులు చాలా దయగల వారు గనుకనే తమకు హాయిగా తిండి పెడుతున్నారని పడుకుంది పుంజు. తన బిడ్డ తెల్లవారితే బలైపోతుందన్న బాధతో కుమిలి కుమిలి ఏడ్చి సొక్కి నిద్రించింది తల్లికోడి.

రెండవ రోజు డిన్నర్ టేబిల్ దగ్గర రావ్, బాబ్జి యిద్దరు కూర్చున్నారు. కోడి పలావ్ తింటూ అడిగాడు బాబ్జి

"బలే బాగుందోయి, కోడంటే యిలా వుండాలి. యెంత మెత్తగా మెదుగుతుందో చూడు" కోడికాలు నోట్లో పెట్టుకుని సంజుకుంటూ అన్నాడు.

"మరేమనుకున్నావోయి. యిది బజారు సరుకుకాదు. ప్రత్యేకంగా యింట్లో పెంచిన పుంజది. దీని సంతతంతా యితేననుకో, తిన్నవాళు ళ నన్ను మరిచిపోయినా వీటి రుచిని మాత్రం మరిచిపోరు" గర్వంగా చూస్తూ అన్నాడు రావు.

ఆ రోజు ఆ పుంజు పలావ్ ఆరగించిన బాబ్జి అనే యింజనీరు, రావుగార్కి అరవై వేల పెండింగ్ బిల్ పాస్ చేసి మరీ వెళ్ళాడు. ఆ రోజంతా ఆ ముసలి కోడి తన కొడుకును బలిగొన్నందుకు, పద్మ వ్యూహంలో చనిపోయిన అభిమన్యుని కొరకు ఏడ్చిన సుభద్రలా ఏడ్చింది. తన ముందే తన సంతతంతా బలయిపోవడం దాన్ని కలచివేసింది. తన గుడ్లు తిని "బేవ్" మని త్రేన్చే యజమాని బొర్రను చూస్తే దానికి అసహ్యవేసింది ఆ రోజంతా ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చింది.

"ఎవరైనా పేద వాళ్ళింటికెళ్ళి గుడ్లు పెడితే? వాళ్ళా గుడ్లమ్ముకొని హాయిగా బతుకుతారు. బ్రతికినం తకాలం తనను బంగారంలా చూసు కుం టారు" అనుకుంది కోడి. తనకింత మంచి ఆలోచన వచ్చినందుకు తెగ మురిసింది. ఆ సాయం త్రమే ప్రక్క వీధిలోని ఓ పూరిపాకలో దూరింది. ఆ పాకవాళ్లు తమయింటి కి ఎవరిదో కోడి వచ్చిందని చూసి తెగసంతోషించారు. పెందలకడే లేచి దాన్ని కోసివండమని ఆ గుడిసె యజమాని భార్యతో చెప్పాడు. దాన్ని బుట్టలో వేసి వాళ్లు పడుకున్నారు. కోడి గుండె గుభిల్లుమంది. రేపు దాన్ని ఎలాతినాలా? అని ఆలోచిస్తూ వాళ్ళు నిద్రలోకి ఒరిగారు. కోడి కూసే సమయానికి, ఆ రోజంతా అన్నంలేక నకనకలాడే ప్రేగులతో ఓ పిల్లి కోడివున్న బుట్టను సమీపించింది. అందులో కోడి వుందని తెలిసి తెగ మురిసింది. అది తనకు బ్రహ్మదేవుని వరమే అనుకుంది. ఒకే సారి తినడమా? సగం తిని రేపటికి దాచుకుందామా? అన్న ఆలోచనతో బుట్టను కాలితో లేపింది ఇదే అదననుకుని కోడి గుడిసె బయటకు తుర్రుమంది. గుడిసె యజమాని లేచాడు. పిల్లి చేసిన మేలుకు కోడి మనస్సులో కృతజ్ఞతలు చెప్పుకుంది. తన ప్రాణాన్ని కాపాడేందుకు పిల్లిని బ్రహ్మ పంపిన వరమే అనుకుంది. కోడి తను చనిపోతే పిల్లికే ఆహారం కావాల నుకుంది. చనిపోయే ముందు నేత్రదానం చేసే మనుషుల్లా. ఆ గుడిసెలోని మనుషులకన్నా తనబంగళా యజమానే నయమనుకుంటూ, తెల్లవారుతుండగా బంగళా చేరింది ముసలికోడి.

"ఒసేయ్ కాంతం" భార్యను పిలిచాడు. పనిమనిషికి డికాషన్‌లో ఉ దుకు నీళ్ళు కలుపుతున్న కాంతం కప్పుతో సహా బయటకొచ్చింది.

"చూశావటే మనకోడి రాత్రి మన నెంత విసిగించిందో"

దాన్ని చూసి ఆమె విస్తుపోయింది. పోయిన వస్తువు దొరికినట్లు చూసింది.

"చూడు కాంతం. ఈ కోడి తిరగమరిగింది. రాత్రి ఎవరో బుద్ధిమం తుడు వదిలి పెట్టాడు. ఇంకొకడైతే పులుసు పెట్టేసుకును.. గుడ్లాపెట్టడం లేదు. ఇక ఇది పిల్లలు చేయదు. మొద్దులా వూరిపోతోంది. ఆ ఏ.ఇ.గాడు కోడిపలావని నా ప్రాణం తీసేస్తున్నాడు. ఈ రోజు సాయంకాలం దాని పని చేసేయి."

"అలాగే' అని కాంతం వంటింట్లోకి పోయింది.

"ఇంతేలే ఈ మనుషులంతా" అనుకుంది కోడి.

–మేరెడ్డి యాదగిరిరెడ్డి
9949415798

ఉందిలే మంచికాలం

అనుకున్నవి
జరగలేదని
అలమటించకు–
అనుకోనివి
జరిగాయని
హతాశుడవుకాకు–
కష్టాలు
వచ్చాయని
కలతచెందకు–
నష్టాలు
ప్రాప్తించాయని
నిరాశపడకు–
గుండెను
నిబ్బరించి
దిటువుచేసుకో–

–గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్
సెల్: 7981616630

వీటికేది సాటి

ఆకాశంలోని చుక్కలు
భూమ్మీది మొక్కలు
రాత్రిపూటే సంభాషించుకుంటాయి
మీరు అమ్మకి గాని బరువా
అనడుగుతాయి చుక్కలు
లేదే అని బదులిస్తాయి మొక్కలు
మొక్కలడిగే ప్రశ్నలకు
చుక్కలూ అలాగే
సమాధానం చెబుతాయి.
అమ్మా మేం మీకు బరువా
అనడుగుతాయి అక్షరాలు
బరువెందుకవుతారు
అనంటుంది కాగితం
కాగితానికి
అక్షరాలు బరువు కానట్టే
భూమికి మొక్కలు
ఆకాశానికి చుక్కలు
బరువుకావు.

–మాధవీసనారా
8639491246

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1327వ రోజు 'శీతాకాలం' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'శీతాకాలం' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.

–సంపాదకులు

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
–డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 9441046839

మంచుపూలలో

హిమం సుమమై
శ్వేతపుష్పాల తుషారం
హిమాలయాలే
మంచుదుప్పటి విలాసం
అంటార్కిటికా
తెల్లగొంగడేసుకునే కాలం.
మంచులోయలు
భూతాపానికి ఆకాశగంగలా
శివుని కొప్పులోంచి
జలధారలు కురుస్తుంటే
తన్నుతాను
సవరించుకునే అమర్నాథుడు
శ్వేత కపోతాల
ఆరాధ్యదైవమైన జగతికి
శిఖరాలయం.
మందాకినీ సలిలత
స్వచ్ఛమైన స్ఫటికం
విశ్వనాథుడి
డమరుక ధ్వనిలో ధ్యానం
విశ్వమంతా
బ్రహ్మీ ముహూర్తాన ఓంకారం
తపస్విలే శశిరేఖలై
ఓంశాంతి జపమాల.
అవని చల్లని స్పర్శ
రూప రస గంధం
యాసంగి పంటల
మేనియపై మంచుపూలు

మనసు తడిసే క్షణం

శీతల సవ్వడితో
మనసు తడిసే క్షణం
మబ్బుల దుప్పటి
కప్పుకున్న ఆకాశం.
పగలే చల్లగాలి
మృదువుగా చేరే
రాత్రి చీకటి
నిండుగా కమ్మే!.
తుంగగా తడిపే
మంచు బిందువులు
గడ్డి పువ్వులపై
మెరుస్తున్న ముత్యాలు
మంటల ఒడిలో

చలిపులి!

మబ్బులు కమ్మిన ఆకాశం
మంచు దుప్పటి కప్పుకుంది
చలి గిలి పెడుతుంది
గిజ గిజ
గజ గజ వణికిస్తుంది
పళ్ళు
పట పట కొరికిస్తుంది
చల్లని గాలితో
ఊసులు చెబుతుంది
విరిసిన విరుల ఎదపై
ముత్యాల సరాలతో
పానుపు వేస్తుంది
మిల మిల మెరిసిపోతూ
పిల్లనగ్రోవిలా
సరాగాల రాగాలు పలికిస్తుంది.
కథలు చెప్పే వేళ
కూరగాయల వాసన
వంటింటి దరికి,
వేడి టీ కప్పు
ఒడికి చేరిక
చిరునవ్వుల
స్నేహానికి సుగంధం
శీతాకాలం తీర్చే
అందమైన శపథం.
పాపల ఆటలతో
పెచ్చులూడే పొద్దు
మసకబారే
సాయంత్రపు గడియలు
తల్లడిల్లే ఆ గాలి ఊపిరిలో
సేద తీరే మనసు
శీతాకాలం
కవిత్వపు పుటల్లో
జీవించిన ఊసు!.

–రజనీ కులకర్ణి

రారమ్మని పిలుస్తుంది చలిని
మది సొదలు వినమంటుంది
నులి వెచ్చని కౌగిలిలో బంధిస్తుంది
చలి గిలికి ఆగలేనంటుంది.
ప్రకృతి కన్నియ
మురిసింది పులకింతలతో
మల్లెల సొగంధాల
పరిమళాలను వెదజల్లుతూ
తరువుల
కొమ్మల ఊయల లూగుతూ.
గువ్వల జంటలా
కువ కువ లాడుతుంది
రమణి
లేలేత బుగ్గల్ని తడుముతుంది
కలికి పెదవుల
హాస దరహాస చంద్రికలై
కవ్విస్తుంది
వన్నెల్తో వెన్నెల్లో గోదారిలా.

–పి.పద్మావతి

చలి గిలి పాటలు

పాతకాలపు పాటలు
పరువంపు మొలకలు
చప్పట్లు నడుమ ముచ్చట్లు
శరదృతువు చలిమూట.
కార్తీకం మోస్తుంది కడవరకు
మొత్తాన్ని గడగడ లాడిస్తూ
అయినా చన్నీళ్ళ స్నానాలు
ఆరోగ్య హేతువులు
చలికి కావాలి
ఉడుకుడుకుపదార్థాలు
వాతావరణానికి అనుసరణ
స్నానాలు, పూజలు
ఉపవాసాలు, ఆరోగ్య రక్షణ
ఇదే హైందవ ధర్మం, సంస్కృతి
కీర్తి దాయకం, అద్భుతం
ఆరోగ్య సూత్రాలు
దైవపూజలు తప్పవు
ఉన్నిబట్టలు
బొంతలు
చలెమ్మ తెస్తుంది
శనక్కాయలు
చెల్లెమ్మకోరె
వేడివేడి బజ్జీలు
మారే రుచులు
మార్చే దిశలు
ధైర్యంగా
మొక్కజొన్న పొత్తులు
ఎంచక్కా తినొచ్చు.
చలికాలం మంచి కాలం
ఈ కాలమే హాయి
దుప్పటి కప్పుకొని
మూడంకె వేసుకొని
నిద్రపోవచ్చు.
శివరాత్రి నాటికి
చెల్లు చలెమ్మ
శివా శివా అంటూ
చలి బైటికి దారి.

–కె.కె.తాయారు

చలికాల మొచ్చింది

చలికాల మొచ్చింది
బలెబలే తెచ్చింది
వల్లకాని సంస్కారం
కొరగాని మమకారం
కులుకుతూ పలుకుదాం
స్వాగతం, సుస్వాగతం
వొల్లువిరిచే మొనగాళ్లు
ఒద్దికగా చేతులుకట్టుకుంటారు
వీధుల్ల తిరిగే కుర్రకారు
తొందరగా ఇళ్ళకి చేరుతారు
అలజడి నిండిన రోడ్లన్నీ
సద్దుమణిగి బిక్కమొగం
వేడిగాతినాలని
భోజనాలని తొందరగా ముగించి
ముసుగు కప్పి గురక పెట్టు
వద్దనుకున్న ఫ్యాన్లు, ఏసీలు
ఆదాచేసే విద్యుత్ బిల్లులు
ముసిరి విసిగించే
ఈగ, దోమలు
మరుగై మెరుగనిపించె
విగతజీవులు
అందరికీ సంస్కారం నేర్పే
చలికాలం.

–రాజప్ప

మనమూ మారాలి

ప్రకృతి విసురుతున్నది
ఒక సవాలు
దానిని ఎదుర్కోవడమే
మన కర్తవ్యం
పండగలు
ఆరోగ్య సూత్రాలు
నియమాలు
మారే వాతావరణానికి
మనం గులాం కావలసిందే
లేకపోతే
ముంచుకు వస్తుంది ముప్పు.
కార్తీకంలో కడుపులో నుండి
చలి పెడుతుంటే
వేకువనే లేవడమా
చన్నీళ్ళ స్నానమా!
చలికాలం
శరీరంలో ఉష్ణోగ్రతలు
తగ్గిపోతాయని డాక్టర్ల గగ్గోలు
వేడివేడి వస్తువులకే
వాళ్ళ ఓటు.
పండగలు వ్రతాలు నోములు
వాతావరణాన్ని
ఓరచూపుతో పక్కన పెట్టి
పరమాత్ముని మీద
భారం వేసి
చెయ్యమంటున్నాయి
చన్నీళ్ల స్నానాలు.
అభ్యాసం కూసు విద్య
పూర్వికులు
అన్ని కాలాలకు
చేశారు గట్టి ప్రయత్నాలు
తమ శరీరం తట్టుకొని గట్టెక్కేలా
అందుకే వారికి
కార్తీకం– వైశాఖం ఒక్కటే.
నేటి పరిస్థితి పూర్తిగా విరుద్ధం
వాతావరణ కాలుష్యాలు
ఆహార, ఆచార, వ్యవహారాలు
తలకిందులు.
అందుకే
ప్రకృతి చెప్పినట్లు
వినాలి
శీతాకాలంలో
శరీర ఉష్ణోగ్రతలు తగ్గకుండా
జాగ్రత్త తీసుకోవాలి.
చలికి రక్షణ తగ్గవచ్చు
గుండెకు హాని కలగవచ్చు
తగిన జాగ్రత్త తీసుకోవడం
మంచు కాలంలో మంచిది.

–డా. సి.వసుంధర

మనసు తడిసే క్షణం

శీతల సవ్వడితో
మనసు తడిసే క్షణం
మబ్బుల దుప్పటి
కప్పుకున్న ఆకాశం.
పగలే చల్లగాలి
మృదువుగా చేరే
రాత్రి చీకటి
నిండుగా కమ్మే!.
తుంగగా తడిపే
మంచు బిందువులు
గడ్డి పువ్వులపై
మెరుస్తున్న ముత్యాలు
మంటల ఒడిలో

చూసేందుకు సుందరమే

దివిలోని దేవతల
చల్లని దీవెనలే
మోయనున్నట్లు
తలపై
మల్లెల జల్లులా కురిసే
మంచుపూల వాన
మనోహరమే!.
శీతల దేశాన కురిసిన
తెలిమంచు వానలో
మంచును బంతిగా మలిచి
మనవరాలితో ఆటలు మురిపమే!.
మంచుపూల ఛాయాచిత్రాలు
చూసేందుకు సుందరమే
ఆ సుందర దృశ్య వీక్షణ
కలిగిస్తుంది ఆహ్లాదమే!.
చలి తట్టుకునేందుకు
కడుపుకు
కుంపట్లు కట్టుకునే
జనుల జీవనం దుర్భరమే!.
చలిపులితో పోరాడుతూ
శత్రువులను ఎదుర్కొనే
సైనికుల విధి సాహసమే!!.

–చంద్రకళ దీకొండ

భవాని సాహిత్య వేదిక నూరవ పుస్తకం "స్మరించుకుందాం" ఆవిష్కరణ



నేటి సమాజంలో మహనీయుల స్మరణ ఎంతో ప్రాధాన్యమైనదని వారి జీవిత చిత్రణ మనలో స్ఫూర్తిని అందిస్తుందని, మన ప్రగతికి బాటలు వేస్తుందని ముఖ్య అతిథి పుస్తక ఆవిష్కర్తగా విచ్చేసిన మౌనశ్రీ మల్లిక్ అన్నారు. భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన నూరవ పుస్తక ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్మరించుకుందాం పుస్తకంలోని వ్యక్తులంతా ప్రాతఃస్మరణీయులని, వారిని ప్రపంచానికి పరిచయం చేసే విధంగా పుస్తకాన్ని రూపొందించారని అన్నారు. నూరవ పుస్తకాన్ని ప్రచురించిన భవానీ సాహిత్య వేదిక అధ్యక్ష, కార్యదర్శులను ఈ సందర్భంగా అభినందించారు విశిష్ట అతిథులుగా విచ్చేసిన గంధ్ర లక్ష్మణ రావు గారు మాట్లాడుతూ తమ సంకలనాల ద్వారా ఎంతో మంది కొత్త రచయితల్ని సాహిత్య రంగానికి పరిచయం చేశారని అభినందించారు. హాస్యబ్రహ్మ శంకర నారాయణ తమ హాస్యంతో సభికులను ,ఉల్లాసపరిచారు. ఉత్తేజపరిచారు. ప్రధాన వక్తగా పాణ్యం దత్త శర్మగారు పుస్తకాన్ని సమీక్షించారు. కార్యక్రమంలో గుండవరం కొండలరావు గారి మారని బతుకులు, నాగమల్ల పున్నం చందర్ గారి త్రిపద చూర్ణం విజయ శ్రీ గారి అమృత పదకుసుమాలు పుస్తకాల్ని ఆవిష్కరించారు. స్తంభంకాడి గంగాధర్ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పాలకుల గండి– ప్రొ॥ జి. హరగోపాల్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ॥ హరగోపాల్

లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పాలకులు గండి కొడుతున్నారని ప్రొఫెసర్ జి. హరగోపాల్ అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెక్యులర్–రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 14న మహబూబ్ నగర్‌లో జరుగుతున్న సమావేశం సందర్భంగా రూపొందించిన ఫోరం తొలిరాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని యూనివర్సిటీ స్థాయిలో సిలబస్‌లో పొందుపరచాలని, ఇందుకోసం మహాసభ తీర్మానం చేయబోతు ందన్నారు. రాజకీయ వాదులు ప్రజలను మతపరంగా విభజించి సమాజం లో విద్వేషాలను రెచ్చగొతున్నారని ఆరోపించారు. ప్రముఖ రచయిత పసునూరి రవీందర్ మాట్లాడుతూ ద్వేషం, అసహనం ఎంత ప్రమాదమో సమాజానికి తెలియజేయాల్సిన అవసరం రచయితలపై ఉందన్నారు. కార్య క్రమంలో కవి భూపతి వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, నరేష్, సూఫీ, గుడిపల్లి నిరంజన్ పాల్గొన్నారు.

నరసింహపురం గ్రామంలో ఒక చెట్టు కన్నంలో ఒక చిట్టి ఉడుత ఒంటరిగా ఉండేది . అది ఒక రోజు తాను ఉంటున్న చెట్టు కన్నంలోంచి ఆహారం కొరకు బయటికి వచ్చింది. దానిని ఒక పావురం చూసింది. అది 'ఏయ్! ఉడుతా ఇక్కడికి రా! ఆడుకుందాం !' అని అంది. ఆ ఉడుత దానికి భయపడి తిరిగి చెట్టుతొర్రలోకి పారిపోయింది.

ఆ తర్వాత మరికొద్ది సేపటికి అది మళ్ళీ ఆహారం కొరకు బయటికి వచ్చింది . ఈసారి దానిని ఆ చెట్టుపైన ఉన్న బుజ్జి కోతి చూసింది. అది దానిని గమనించి 'ఉడుతా!ఇక్కడికి రా! ఆడు కుందాం' అని పిలిచింది. వెంటనే ఆ ఉడుత ఆ బుజ్జి కోతినిచూసి మళ్లీచెట్టుతొర్రలోకి పారిపోయింది.

ఆ తర్వాత కొద్దిసేపటికి అది మళ్లీ బయటకు వచ్చింది. ఈసారి ఆ పావురం మళ్లీ ఉడుతను రమ్మని పిలిచింది. కోతి కూడా ' ఉడుతా! ఉడుతా! మా దగ్గరకు రా ' అని మళ్లీ పిలిచింది. కానీ అది ఈసారి వాటిని చూసి భయపడలేదు . అప్పుడు ఆ బుజ్జికోతి " ఏయ్! ఉడుతా! మాతో స్నేహం చేస్తావా! మేము ఈ చెట్టుపైననే ఉంటాం " అంది. అది విన్న ఉడుత " అమ్మో! నాకు చాలా భయం. మీరు ఎలాంటివారో నాకు తెలియదు. మా అమ్మ మంచివారితోనే స్నేహం చేయాలని చెప్పింది" అని అంది. అప్పుడు పావురం " మేము మంచివారమే. మిత్రులం కూడా! నీ శత్రువులం కాము. నీవు మమ్మల్ని చూసి భయపడవద్దు. మీ అమ్మ చెప్పింది కూడా నిజమే! ఎవరితోనైనా వారి స్వభావాన్ని చూసి మంచివారు అని ఎంచుకున్నాకే స్నేహం చేయాలి" అని అంది. "సరే! నేను ఆలోచించి చెబుతాను" అంది ఉడుత. తర్వాత అది చెట్టు కన్నంలోనికి వెళ్లింది.

మరుసటిరోజు ఆ ఉడుత మళ్లీ బయటకు వచ్చి ఒక చెట్టుకొమ్మ మీద కూర్చున్నది. అప్పుడే ఒక డేగ అనుకోకుండా ఆకాశంలో ఎగురుతూ వచ్చింది. అది ఉడుత కూర్చున్న చెట్టుకొమ్మ వెనక దాక్కుంది . రానున్న ప్రమాదాన్ని ఆ ఉడుత గమనించలేదు.కానీ పావురం గమ నించింది.వెంటనే అది చెట్టుకొమ్మ పైన ఉన్న కోతికి ఈ సంగతి చెప్పింది. కోతి ఒక్క ఉదుటున ఆ చెట్టు కొమ్మపై నుండి ఆ డేగపై దూకింది. వెంటనే దానికి భయపడిన డేగ తప్పించుకొని అక్కడి నుండి పారిపోయింది.

అది చూసిన ఉడుత " ఓ బుజ్జికోతీ! నీవు ఎంత మంచిదానవు. నా ప్రాణం కాపాడావు. నేను నా శత్రువైన డేగను గమనించలేదు . నీవు కాపాడకుంటే ఆ డేగ నన్ను పట్టుకుని ఎగిరిపోయేది . నిజంగా నీవు నాకు చాలా ఉపకారం చేశావు. నీ మేలు మరచిపోను" అని అంది. అప్పుడు కోతి " అయ్యో ఉడుతా! నీ ఆపదను చూసి నాకు మొదట చెప్పినది ఈ పావురమే! అందువల్లనే నేను నిన్ను కాపాడాను. ఈ గొప్పతనం పావురానిది తప్ప నాది కాదు" అని అంది. అప్పుడు ఉడుత " ఓ పావురం కోతుల్లారా! ఇక నుంచి మీరు నా మిత్రులు. నా మిత్రులైన మీకు నా ధన్యవాదాలు. మీలాంటి మంచివారి కొరకే నేను ఎదురు చూస్తు న్నాను. ఆపదలో సాయం చేయడం కన్నా మంచి తనం ఏముంటుంది? మనకు మేలు చేసేవారే నిజమైన స్నేహితులని, అలాంటి వారితోనే స్నేహం చేయాలని మా అమ్మ చెప్పింది. మీతో స్నేహానికి నేను ఇప్పుడు సిద్ధంగా ఉన్నాను. మీరు రోజూ ఇక్కడకు రండి. నేను కూడా వస్తాను. మనం కలిసి ముచ్చటించుకుందాం"అని అంది.వెంటనే పావురం తాను తెచ్చిన ధాన్యాన్ని ఆ ఉడుత ముందు పోసింది. ఆ కోతి తాను తెచ్చిన పండును ఉడుతకు ఇచ్చింది. అప్పుడు ఆ ఉడుత "ఇప్పుడు నేను ఒంటరిని కాను. నాకు మంచి నేస్తాలు దొరికారు " అని అంది. దాని మాటలకు పావురం, బుజ్జికోతి ఎంతో సంతో షించాయి. ఉడుత సంతృప్తిగా ఆ ధాన్యాన్ని పం దును తిని మర్నాడు వస్తానని వాటికి చెప్పి తన కన్నంలోకి వెళ్ళిపోయింది.

–సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
9908554535

ఆకాశవాణిలో లలిత గీతాలకు విశిష్టత కల్పించిన పాలగుమ్మి

సూరిబాబు, లక్ష్మీరంగాచార్యకు పురస్కారం బహూకరిస్తున్న అతిథులు

లలిత గీతాలకు ఆకాశవాణిలో ఎందరో మహానుభావులు ప్రాచుర్యం కల్పిస్తే పాలగుమ్మి విశ్వనాథం విశిష్టత కల్పించారని విశ్రాంత ఐఏఎస్ అధికారి డా॥కే.వి.రమణాచారి అన్నారు. పాలగుమ్మి మధుర పాటల గుమ్మపాలు అని అభివర్ణించారు. మోహన్ మెలోడీస్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత కళాకారుడు పాలగుమ్మి విశ్వనాథం జయంతి కార్యక్రమాన్ని త్యాగరాయ గానసభలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రమణాచారి ఈ సందర్భంగా లలిత సంగీత గాయకులు, గురువులు మల్లాది సూరిబాబు, రామలక్ష్మి రంగాచార్యలకు పాలగుమ్మి స్మారక పురస్కారం బహూకరించి మాట్లాడారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ పురస్కార గ్రహితలు రామలక్ష్మి సూరిబాబు స్వర గంగా ప్రవాహంలో గాన శిరోమణులని ప్రశంసించారు. ఆకాశవాణి లలితగీతాల పుట్టినిల్లు అని అన్నారు

ఘంటసాల పాటల అనుకరణలో మేటి.. నాగేశ్వరరావు

నాగేశ్వరరావుకు ఘంటసాల పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న అతిథులు.

హైదరాబాద్, డిసెంబర్ 11:ఘంటసాల పాటల అనుకరణలో మేటి పేరి నాగేశ్వరరావు అని ప్రముఖ గాయకుడు చింతలపూడి త్రినాథరావు అన్నారు. భారతి ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేరి నాగేశ్వరరావుకు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవం సభ గురువారం రాత్రి త్యాగరాయ గానసభలో జరిగింది. సంస్థల పోఆన వరల్డ్ రికార్డ్ సమన్వయ కర్త కేవీ రమణారావు మాట్లాడుతూ నాగేశ్వరరావు గళం విభిన్నమన్నారు. ఘంటసాల స్వరానికి సామీప్యంగా ఉంటుందన్నారు. సిండికేట్ బ్యాంక్ విశ్రాంత్ ఏజీఎం పేరి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రసన్న నాగేశ్వరరావు ఘంటసాల యుగళ గీతాలు మధురంగా ఆలపించారు.

'జానకీదేవి యాత్రలు' పాఠకులకు విజ్ఞాన సమాచారం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు.

హైదరాబాద్, డిసెంబర్ 11:వరంగల్, ఖమ్మం జిల్లా జీళ్ల చెరువు నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలు, క్షేత్రాల విశేషాలు షమీర్ జానకీదేవి తన 'మేము మా యాత్రలు' సంపుటిలో దర్శనీయం చేశారని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అన్నారు. చిక్కడపల్లిలోని సిల్వర్ ఓక్ దామాంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వసం సంజీవరావు, ఆకెళ్ల శేషుకుమార్ ప్రచురణకర్త జ్యోతి వలభోజుల పాల్గొన్నారు.

ధనుంజయనాయక్‌కు హ్యూమన్ రైట్స్ ఎక్స్‌లెన్సీ అవార్డు

ధనుంజయనాయక్‌కు అవార్డు బహూకరిస్తున్న అతిథులు.

హైదరాబాద్, డిసెంబర్ 11: హక్కులు, చట్టాలపై ప్రజల అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం.ధనుంజయ నాయక్ హ్యూమన్ రైట్స్ ఎక్స్‌లెన్సీ అవార్డు 2024కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ తెలి పారు. సోమవారం బర్కత్‌పురలోని కౌన్సిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ డాక్టర్ ధనుంజ యనాయక్ ట్రైబల్ వెల్ఫేర్‌తో పాటు నిరుపేద హక్కుల పట్ల ఎన్నో కార్యక్ర మాలు నిర్వహించి ఉచితంగా సేవలు అందించారని ఆయన చెప్పా రు. అం తర్జాతీయ మానవ హక్కుల దినోత్స వం సందర్భంగా రెడ్డి కళాశా లలో జరిగే కార్యక్రమంలో ఈ అవా ర్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

పేదరికాన్ని పెంచి పోషిస్తున్న ఆరోగ్య అభద్రత !

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదన లాంటి అంశాలకు వ్యక్తిగత ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనించారు. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది.

ప్రజారోగ్యం ప్రభుత్వ కనీస బాధ్యత:

వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్‌న "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం-2024 థీమ్‌గా "ఆరోగ్యం - ప్రభుత్వ కనీస బాధ్యత" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా అందించాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలుతెలుసుకోవాలి.

సార్వత్రిక ఆరోగ్య భద్రత సవాళ్ళు, అధిగమించే మార్గాలు:

సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసర సబ్బు లాంటి పదార్థాలు లేదని తెలుస్తున్నది.

ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవ డం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది.

అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సకల్పించినట్లు అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్ధిల్లుతుందని గమనించాలి.

ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశు భ్రతను పాటించాలి.

(12 డిసెంబర్ "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం" సందర్భంగా)

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించండి.. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వినతి

ఆదిలాబాద్, డిసెంబర్ 11:ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ ను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమైనట్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు సమస్యల గురించి సమావేశంలో మాట్లాడడం జరిగిందని, అందులో ప్రధానమైన అంశాలపై చర్చించడ మైందన్నారు. వాటిలో గిరిజన ప్రాంత గ్రామాల అనుసంధానం కోసం రోడ్లు మంజూరు, గిరిజన గ్రామాల్లో మౌళిక వసతుల కోసం సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, కమ్యూనిటీ హాల్స్ మంజూరు గురించి సర్వే పూర్తయిన అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు.

గిరి వికాస్ ద్వారా ఆదివాసీ రైతులందరికీ బోర్ వెల్స్, కరెంట్ మోటార్స్ మంజూరు గురించి, క్రీడా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, ఆట వస్తువులు మంజూరు చేయాలనీ, సీఆర్టీలకు టైమ్ స్కేల్ వేతనం ఇవ్వాలని సీఆర్టీ, ఏఎన్ఎంలకు దినసరి వర్కర్స్ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రములు, పోటీ పరీక్షలకు శిక్షణ కేంద్రములు మంజూరు గురించి ఉట్నూర్ ఐటీడీఏలలోపూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని, పీసా కోఆర్డినేటర్ ల వేతనములు విడదల చేయాలన్నారు.

పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీని కోరినట్లు వారికి తెలిపారు. తాము తెలిపిన అంశాల గురించి కార్యదర్శి సానుకూలంగా స్పందించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించడమైనదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ తెలిపారు.

విగ్రహ ధ్వంసం ఘటన దురదృష్టకరం : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, డిసెంబర్ 11: ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు తలసానికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకొని, పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయ నిర్వాహకులు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉండే సికింద్రా బాద్ ప్రాంతంలోని అమ్మవారి ఆలయంలో విగ్రహం ధ్వంసం ఘటన దురదృష్టక రమంటూ విచారం వ్యక్తం చేశారు.

ఘటన జరిగిన సమయంలో ఐదారు రోజులు ఈ ప్రాంతం మొత్తం భయానకర పరిస్థితులు ఉన్నాయ న్నారు. ఎవరి మనోభావాలు వారికి ఉంటాయని, వాటిని దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదన్నారు. ఎంతో భక్తితో కొలుచుకునే అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనతో బస్తీవాసులు కూడా తీవ్ర ఆగ్రహానికి గురైన విషయాన్ని గుర్తు చేశారు. భక్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని నూతన విగ్రహ ప్రతిష్ఠ కోసం తాను చర్యలు చేపట్టగా.. అదే సమయంలో ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కోసం ముందు కొచ్చిందని వివరించారు. ప్రజల సంతోషమే తమకు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇకపై ఇలాంటి ఘటనలు సమాజానికి మంచిది కాదని, పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏపిని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం.. కలెక్టర్ల సదస్సులో పవన్

అమరావతి, డిసెంబర్ 11:ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం రూ.10లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ?.. స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని అంటూ స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

కర్నాటి లింగయ్యను సత్కరిస్తున్న అతిథులు

అఖిల భారతీయ భాష సాహిత్య సమ్మేళన్, భోపాల్ వారు మంగళవారం ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కర్నాటి లింగయ్య గారికి ప్రతిష్టాత్మక "భారత్ భాషా భూషణ్ అవార్డును" అందజేసి మెమెంటో, సర్టిఫికెట్ ఆఫ్ భారత్ భాషా భూషణ్ మరియు పట్టు శాలువాతో సత్కరిస్తున్న జాతీయ అధ్యక్షులు డాక్టర్ రవీందర్, అఖిల భారతీయ సాహిత్య సమ్మేళనం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి మరియు ప్రధాన కార్యదర్శి తంగిరాల చక్రవర్తి, కే విశ్వేశ్వరరావు.



రాము తెలివి

కథ

అనగనగా గుండారం ఊరు. ఆ ఊరిలో సురేశ్ అనే రైతు ఉన్నాడు. అతనికి రాము అను కొడుకు ఉన్నాడు. అతడు రెండవ తరగతి చదువుతున్నాడు. రాముకు నాయనమ్మ రేణుక ఉంది. ఒకరోజు పగలు బడినుంచి వచ్చాడు. నాయనమ్మ కాళ్ళు జారి బావిలో పడింది. అది చూచిన రాము పొడుగు తాడు తెచ్చాడు. తాడుకొన బావిలో విసిరాడు మరొక కొన పైన కట్టాడు. తాడును పట్టుకో నాయనమ్మా అని అరిచాడు. తాడును పట్టుకుంది. ఆ అరుపులకు అందరూ గుమిగూడారు. బావిలోకి దిగి ముసలవ్వను తీసి కాపాడారు. అందరు రాము సమయస్ఫూర్తికి, సాహసానికి మెచ్చుకున్నారు.

-డాక్టర్ వాసరవేణి పర్శరాములు
9492193437



సాహిత్యం, సామాజిక నిర్వహిస్తున్న

'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ

అడ్మిన్: రమాదేవి
8985613123

ఆచరణలో అర్థం అవుతాడు

పైపై తీయటి పలుకులతో
పలకరించే మనిషితో మోసపోకు
ఆ మనిషి అంతరంగమేమిటో గ్రహించు
తమ అవసరాని కోసం కొందరు తేనె పూసిన కత్తుల్లాగ ప్రవర్తిస్తుంటారు.
తేనెను చూసి మోసపోవద్దు
లోపట ఉన్నది కత్తి అని తెలుసుకో
నేటి సమాజం అంతా మోసపూరితమే
మెరిసేదంతా బంగారం కాదుగా.
స్వార్థంతో ఎందరో నేడు ఎన్నో మోసాలకు
పాల్పడుతుంటరు వారితో జాగ్రత్తగా మసులుకో
మనిషి లోపలి మనిషిని అర్థం చేసుకొని వాళ్లతో మసలుకో.
కొందరు కఠినంగా వ్యవహరించినా, ఖచ్చితమైన మాటలు మాట్లాడినా
వారి అంతరంగం అత్యంత సుందరంగా ఉండొచ్చు
నేర్పుగా వారితో మాట్లాడి వారి తత్వాన్ని గ్రహించు
బంగారాన్ని రాపిడి చేస్తేనే అసలో నకిలీదో తేలుతుంది
మనిషి తో కూడా సోపతి చేస్తే గాని అతనిలోని అంత రంగం
బయటపడదు సుమా!.

-అక్కి నర్సింలు గౌడ్

మోసపూరితమైన మాటలు

తీయ తీయని మాటలతో
ఎదుటివారిని ఆకర్షిస్తూ
ప్రలోభ పెడుతూ, నక్క వినయాలు
ప్రదర్శించి, ఎదుటివారిని
సమ్మో హితులను చేసేస్తారు
అవలీలగా ,అలవోకగా.
ఈనాడు సమాజంలో
స్వార్థపూరితమైన మనసులతో
కల్మషంతో నిండిన ఆలోచనలతో
మన చెంత చేరే వారే ఎక్కువ
మోసపూరిత మాటలకు
విలువనివ్వద్దు
నమ్మించి మోసం చేసే వారే ఎక్కువ.
వారినుడివే తేనె లాంటి
తీయని పలుకులకు మురిసిపోక
సత్యాన్ని గ్రహించి మసలిన
నాడు నీకు అంతా శుభమే.
నిజాన్ని నిర్భయంగా
ముక్కు సూటిగా చెప్పే వారే
ఎప్పుడూ నీతి నిజాయితీలకు
ఆదర్శంగా మెలుగుతారు
వారి అంతరంగాన్ని గ్రహించి
పరిశీలించి, పరిశోధించి
లోపలి మనిషి బయటికి వస్తే
అసలు స్వరూపాన్ని అంచనా వేసే
శక్తి ,యుక్తి కలిగిన వారు అవుతారు.

-రాచర్ల సులోచన

వెంట ఉండి చూడు

నవనాగరిక సమాజంలో
మేకవన్నె పులుల్లాంటి
మనుషులు ఎక్కువగా
తారసపడుతున్నారు...
మదిలో ఒకటి ఆలోచిస్తూ
నోటితో మరొకటి చెప్తూ
చేతల్లో ఇంకొకటి చేస్తూ
జీవనయానం సాగిస్తున్నారు...
పెద్దలు చెప్పినట్టు
ఇంటవుండి చూడు
వెంటబోయి చూడు
చందాన.... అనుక్షణం
అప్రమత్తంగా ఉంటేనే శ్రేయస్కరం...
పై పై మెరుగులు చూసి
తీయ తీయ సంభాషణలు విని
స్నేహం చేస్తే....
ఎదురయ్యే పరిస్థితుల
పర్యవసానం ఊహతీతం....
లోపలి మనిషిని గ్రహించడం
కష్టతరమైన విషయం సుమా....
అనుక్షణం అప్రమత్తంగా వుంటూ
ఆచి తూచి అడుగులు వేస్తూ....
ఓ ప్రణాళికా బద్ధంగా ఆలోచిస్తేనే
అపజయాల బారిన పడకుండా
చేరగలం విజయశిఖరం..!!

-లక్ష్మీ పద్మజ దుగ్గరాజు
హైదరాబాద్

లోపలి మనిషి

అడుగడుగునా కనిపించే.
అంతరంగపు అశాంతి,
బయట కాంతుల గానానికి
లోపల దుఃఖ గానాలు.
హాస్యంతో నిండిన ముఖం,
గుండె లోపల బద్ధకానికి మూలం.
అమ్మల్ని చూడమని కాళ్లాపులు,
మరి నిజానికి
ఎంతమంది చూస్తున్నాం?
ప్రేమించమని ప్రపంచం
గోల చేస్తోంది,
కానీ మనసులో మాత్రం విద్వేషం
తడుస్తుంది.
పెద్ద పెద్ద మాటల వెనుక
చిన్న చిన్న స్వార్థపు బీజాలు.
లోపల మనిషి ఎదిగేది ప్రేమతోనా?
లేదా, పిరికితనంతో?
అది మనకే ప్రశ్న.
మనిషి ఆత్మకు స్వేచ్ఛ ఇచ్చే రోజును
మనమే చూస్తామా?
లేదా, మన హృదయాల గోడల్లో
ఇకముందు కూడా
చీకటి పేరుకుపోతుందా?

-రజనీ కులకర్ణి

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.